RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ  సంపుటి : 13  సంచిక : 259 గురువారం, ఫిబ్రవరి 05 2026 ,  పేజీలు - 8  వెల : 3/-




# తెలంగాణ కోసం సర్వం త్యాగం చేసిన

# జయశంకర్ జాతిపిత

- మిర్యాలగూడ ప్రజాపాలన
-ప్రజా విజయోత్సవ సభలో పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- హాజరైనమంత్రులుఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్



**మిర్యాలగూడ:** గత ప్రభుత్వంలో భార్యాభర్తలు ఫోన్‌లో మాట్లాడుకుంటే ట్యాప్ చేసి విన్నారని, అలా చేయడం దుర్మార్గమని, చివరికి జడ్జిలు, ప్రతిపక్ష నేతలు, సినీతారలను కూడా వదల్లేదని సీఎం రేవంత్ రెడ్డి ఆక్షేపించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్?కు సిట్ నోటీసులిస్తే జాతిపితకు నోటీసు ఇస్తారా అని ఎదురు దాడికి దిగుతున్నారని మండిప డ్డారు. మీ జాతికి పిత కావచ్చున్న ఆయన మీతో ప్రజలకు ఏం పని అని విమర్శించారు. హరీశ్‌రావు, ఎర్రబెల్లి, కృష్ణారావు వంటి నేతలు మీ జాతి కావచ్చుని నిప్పులు చెరిగారు. ఘోర నేరాలు చేస్తే పోలీసులు ముసుగు తొడిగి పట్టుకుని వస్తారని, హరీశ్‌రావు, కేటీఆర్‌లను అలాగే పట్టుకుని రావాల్సిందన్నారు.తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగిందన్న రేవంత్ రెడ్డి 7 కార్పొరేషన్లు, 116 మున్సి పాలిటీల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని మాట్లా్డారు. ఈ ఎన్నికల్లో కాంగ్రె స్‌కు ఎదురే లేదని తమ విజ యాన్ని అడ్డుకోలేరని చెప్పారు. అభివృద్ధిని చూసి మున్సిపల్ ఎన్నికల్లో తీర్పు ఇవ్వాలని ప్రజలను కోరారు. రేషన్ కార్డుల కోసం గతంలో పదేళ్లపాటు ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉండేదన్న ఆయన రాష్ట్రంలో 3.17 కోట్ల మందికి 6 కిలోల సన్నబియ్యం ఇస్తున్నామన్నారు. సన్న బియ్యం వచ్చిన వారు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయండని పిలుపునిచ్చారు. వరి ఉత్పత్తిలో మిర్యాలగూడ ఆసియాలోనే ముందు వరుసలో ఉందన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్‌పై దాఖలైన అనర్హత

# పిటిషన్ కొట్టివేత

- ఆధారాలు చూపలేకపోయారన్న స్పీకర్



**జగిత్యాల :** జగిత్యాల శాసనసభ్యుడు సంజయ్‌కు ఊరట లభించింది. ఆయనపై దాఖలైన అనర్హత పిటిషన్ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కొట్టేశారు. సంజయ్?పై అనర్హత కోరుతూ బీఆర్ఎస్ నేతలు పిటిషన్ వేశారు. దానిని కొట్టేస్తూ స్పీకర్ తీర్పును వెలువరించారు. పార్టీ మారారనడానికి సరైన ఆధారాలు లేవని సభాపతి పేర్కొన్నారు. మొత్తం 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత కోరుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఏడుగురు ఎమ్మెల్యేల విషయంలో స్పీకర్ తీర్పును వెలువరించారు. సంజయ్‌కుమార్‌తో కలిపి ఇప్పటివరకు 8 మంది ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లు కొట్టివేశారు.నేను బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేనే : తనపై బీఆర్ఎస్ నాయకులు దాఖలు చేసిన అనర్హత పిటిషన్‌పై స్పీకర్ తీర్పు వెలువరించిన సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ స్పందించారు. తాను బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేనని ఆయన స్పష్టం చేశారు. నెలకు రూ.5వేలు ఆ పార్టీకి కట్ అవుతున్నట్లుగా తెలిపారు. బీఆర్ఎస్ అని అఫిడవిట్ ఇచ్చానని సంజయ్? తెలిపారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ బిల్లులు పెట్టి, విప్ జారీ చేస్తే మద్దతు ఇస్తానని స్పష్టం చేశారు. జగిత్యాల అభివృద్ధి కోసం సీఎం, కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నానని వివరించారు. జగిత్యాలకు నిధుల కోసమే సీఎం రేవంత్‌రెడ్డిని కలిశానని తెలిపారు. సీఎం కలిసి కండువా కప్పగానే తన ఆస్పత్రిపై బీఆర్ఎస్ శ్రేణులు దాడి చేశాయన్నారు. వివరణ చెప్పుకునేందుకు బీఆర్ఎస్ నాయకత్వం తనకు చిన్న అవకాశం కూడా ఇవ్వలేదన్నారు.

# మున్సిపల్ ప్రచారానికి పవన్ కల్యాణ్

## - బీజేపీకి మద్దతు ప్రకటించిన జనసేనాని



**హైదరాబాద్ :**తెలంగాణ పురపాలక ఎన్నికల్లో జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్? కల్యాణ్ ప్రచారం నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 7,9 తేదీల్లో బీజేపీ అభ్యర్థుల తరఫున మున్సిపాలిటీల్లో ప్రచారం చేసేందుకు ఆయన తెలంగాణ రానున్నారు. ఈ విషయాన్ని జనసేన కేంద్ర కార్యాలయం అధికారికంగా వెల్లడించింది. ఎన్నికల ప్రచారానికి సంబంధించిన రూట్?మ్యాప్?ను త్వరలో ప్రకటించనున్నారుపవన్? కల్యాణ్?తో తెలంగాణ బీజేపీ నేతల భేటీ : తెలంగాణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈసారి అత్యధిక స్థానాల్లో గెలుపొందడమే లక్ష్యంగా బీజేపీ వ్యూహాలను రచిస్తోంది. ఓవైపు పార్టీ శ్రేణులందరినీ ఒక్కతాటిపైకి తీసుకొస్తూ మరోవైపు ప్రముఖులతో ఎన్నికల ప్రచారం నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఏపీ ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్? కల్యాణ్?ను తెలంగాణ బీజేపీ నేతలు కలవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సందర్భంగా వారి మధ్య పలు అంశాలు చర్చకు వచ్చినట్లుగా తెలిసింది.పురపాలక ఎన్నికల్లో బీజేపీకి పవన్? కల్యాణ్ మద్దతు : కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్? రావులు మంగళవారం ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్? కల్యాణ్?తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులు, పురపాలక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించినట్లుగా ఆ పార్టీ నేతలు వెల్లడించారు. మున్సిపల్ ఎన్నికల్లో జనసేన తరఫున బీజేపీకి సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లుగా పవన్ స్పష్టం చేశారని పార్టీ వర్గాలు తెలిపాయి. ఏపీలో కూటమి ధర్మాన్ని ఏవిధంగానైతే పాటిస్తున్నారో ఇక్కడ కూడా అదే స్ఫూర్తితో బీజేపీ విజయానికి జనసేన సైనికులు కృషి చేస్తారని భరోసా ఇచ్చినట్లు తెలిపారు. బీజేపీ అభ్యర్థుల గెలుపునకు రాష్ట్రంలో పర్యటించేందుకు, బహిరంగ సభల్లో పాల్గొనేందుకు పవన్ సానుకూలంగా స్పందించారని రామచందర్ రావు వెల్లడించారు.లేఖ విడుదల చేసిన జనసేన పార్టీ : మరోవైపు బీజేపీకి మద్దతు ప్రకటిస్తున్నట్లు జనసేన కేంద్రకార్యాలయం కూడా ఓ లేఖను విడుదల చేసింది. తెలంగాణలో జరగబోయే పురపాలక ఎన్నికల ప్రచారంలో జనసేన అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్? పాల్గొనాలని నిర్ణయించుకున్నట్లుగా అందులో పేర్కొంది. ఫిబ్రవరి 7,8 తేదీల్లో పలు మున్సిపాలిటీల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం తెలిపింది. అయితే పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ ఇంకా విడుదల కావాల్సి ఉంది. సినీనటుడిగా, రాజకీయనేతగా పవన్‌కు ఉన్న చరిష్మాను బీజేపీ ఉపయోగించుకోవాలని భావిస్తోంది ఈ నేపథ్యంలోనే పురపాలక ఎన్నికల్లో ఆయనతో ప్రచారం చేయించాలని నిర్ణయించినట్లుగా తెలిసింది.

## జేఈఈ మెయిన్స్ సెషన్-1

## ఆన్సర్ కీ విడుదల



**న్యూఢిల్లీ4:** జేఈఈ మెయిన్స్-2026 సెషన్-1 పరీక్షకు సంబంధించిన ఆన్సర్ కీని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ బుధ్‌వారం విడుదల చేసింది. డైరెక్ట్‌గా జేఈఈ మెయిన్స్ ఆన్సర్ కీ ద్వారా ఈ విండో నేటి నుంచి అభ్యర్థులకు అందుబాటులో ఉంటుందని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వివరించింది. ఫిబ్రవరి 6వ తేదీన ఈ విండో క్లోజ్ అవుతుందని అభ్యర్థులకు స్పష్టం చేసింది. అనంతరం ఈ విండో 2 నుంచి 3 రోజులు తెరిచి ఉంటుందని వివరించింది. ఈ సమయంలో అభ్యర్థులు తాత్కాలిక సమాధాన కీని సవాల్ చేసుకోవచ్చుని.. అందుకు ప్రతి ప్రశ్నకు రూ.200 చెల్లించాలని అది కూడా ఆన్‌లైన్‌లోనే చేయాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. సబ్జెక్ట్ నిపుణులు అన్ని ప్రశ్నలను పరిశీలించి.. తుది సమాధానానికి సంబంధించిన కీని ప్రకటిస్తారని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పేర్కొంది.

# క్యాన్సర్ మరణశాసనం కాదు

# శరీరం చెప్పే మాట వినాలి

- కిమ్స్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవం
- వయసుతో సంబంధం లేకుండా క్యాన్సర్ వ్యాధులు
- ముందస్తు గుర్తింపుతోనే నివారణ సాధ్యం
- కిమ్స్ ఆసుపత్రి కార్యక్రమంలో పాల్గొన్న చిరంజీవి




**సికింద్రాబాద్ :** క్యాన్సర్ వ్యాధి అనేది దేవుడు ఇచ్చిన శాపం కాదు. అది మన జీవన విధానంలో మనతోనే మొదలువుతుందన్నారు" పద్మవిభూషన్, మెగాస్టార్ చిరంజీవి. బుధవారం కిమ్స్ హాస్పిటల్స్ సికింద్రాబాద్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన క్యాన్సర్‌పై అందరిలోనూ అవగాహన రావాలన్నారు. ముందస్తు జాగ్రత్త అవసరం : క్యాన్సర్ అనగానే జీవితం ముగిసినట్లే అంతా అనుకుంటున్నారని, కానీ ఇక్కడ ఇంత మంది క్యాన్సర్ వ్యాధిని జయించిన వారిని చూస్తుంటే డాక్టర్లు ఎంతో కష్టపడుతున్నారో అర్థమవుతుందని చిరంజీవి అన్నారు. క్యాన్సర్ అనేది మనకు మరణశాసనం కాదు ముందస్తుగా గుర్తిస్తే క్యాన్సర్?ని కూడా జయించి సాధారణ జీవితాన్ని అస్వాదించవచ్చున్నారు. ఇక్కడ ఎంతో మంది చిన్నారులను కూడా చూస్తున్నామని వారి కూడా క్యాన్సర్ బారిన పడ్డారంటే ఎంతో బాధగా ఉందన్నారు. ప్రతీ ఒక్కరూ కూడా ఈ వ్యాధిపై అవగాహన పెంచుకొని, ఆయా లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులు సంప్రదించాలని చిరంజీవి సూచించారు."గతంలో నా స్నేహితుడు ఒకరు క్యాన్సర్ బారిన పడితే వెంటనే గమనించి వైద్యం తీసుకున్నాడు. అప్పుడే వైద్యులు దాన్ని నివారించగలిగారు. ఇప్పుడు పదేళ్ల నుంచి హాయిగా ఉంటున్నాడు. శరీరం చెప్పే మాట అందరూ వినాలి. నాకు క్యాన్సర్ రాదులే అని నిర్లక్ష్యం చేయకూడదు. మొదటి దశలోనే దాన్ని గుర్తిస్తే 90 శాతం తగ్గించుకునే అవకాశాలు ఉన్నాయి. అమ్మాయిలకు చిన్న వయసులోనే వ్యాక్సిన్‌లు వేయిస్తే కొన్నిరకాల క్యాన్సర్ల బారిన పడకుండా కాపాడొచ్చు. మహిళలు కూడా జాగ్రత్తగా ఉండాలి. వ్యాక్సిన్‌లు తీసుకోవాలి. అందరూ జీవనశైలిలో మార్పులు చేసుకుని ఆరోగ్యకరమైన వాటిని తినాలి"

# మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన రద్దు

## బీజేపీ ప్రభుత్వం ఏర్పాటుకు లైన్ క్లియర్



**న్యూఢిల్లీ:** మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను రద్దు చేశారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము బుధవారం నాడు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఆ రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటుకు మార్గం సుగగమైంది. రాజ్యాంగంలోని 356వ అధికరణలోని క్లాజ్ (2) ద్వారా తనకు సంక్రమించిన అధికారాలతో 2025 ఫిబ్రవరి 13న మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధిస్తూ జారీ చేసిన ఆదేశాలను రద్దు చేస్తున్న ట్టు రాష్ట్రపతి ఆ ఉత్తర్వుల్లో పేరొ ్కన్నారు. 2026 ఫిబ్రవరి 4వ తేదీ నుంచి తక్షణమే ఈ ఆదేశాలు అమల్లోకి వచ్చినట్టు తెలిపారు.జాతుల మధ్య ఘర్షణలతో మణిపూర్ అట్టుడకడంతో ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ గతేడాది రాజీనామా చేశారు. దీంతో తొలుత 6 నెలలపాటు అక్కడ రాష్ట్రపతి పాలన విధించి మరోసారి దానిని పొడిగించారు. ఈ క్రమంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు కేంద్రం చేపట్టిన సన్నాహకాల్లో భాగంగా బీజేపీ రాష్ట్ర శాసనసభా పక్ష నేతగా యుమునాం ఖేమ్‌చంద్ సింగ్‌ను ఆ పార్టీ ఎమ్మెల్యేలు మంగళవారం నాడు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీంతో 62 ఏళ్ల ఖేమ్‌చంద్ మణిపూర్ కొత్త ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.మణిపూర్ రాజకీయాల్లో బీజేపీ కీలక నేతగా ఖేమ్‌చంద్ పేరు తెచ్చుకున్నారు. 2017, 2022 అసెంబ్లీ ఎన్నికల్లో ఇంఫాల్ వెస్ట్‌లోని సింజమీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2017 మార్చి నుంచి 2022 మార్చి వరకూ మణిపూర్ అసెంబ్లీ స్పీకర్‌గా పనిచేశారు. 2022 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ మెజారిటీ సాధించడంతో బీరేన్ సింగ్ ప్రభుత్వంలో రెండోసారి క్యాబినెట్ మంత్రిగా సింగ్ నియమితులయ్యారు. మున్సిపల్ పాలనా వ్యవహారాలు, హౌసింగ్ డెవలప్‌మెంట్, గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్, విద్యా శాఖలను నిర్వహించారు.

# మహిళలను మోసం చేసిన

# కాంగ్రెస్ ప్రభుత్వం



**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 04:** తెలంగాణలో రాజకీయాలు చాలా దయనీయంగా ఉన్నాయని.. మనదేశ సంస్కృతి సంప్రదాయాలపై సీఎం రేవంత్ రెడ్డి దాడి చేస్తున్నారని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ సిన్హా విమర్శించారు. బుధవారం నాడు మహబూబ్ నగర్‌లోని ఎంవిఎస్ కాలేజీ గ్రౌండ్‌లో బీజేపీ విజయ సంకల్ప సమ్మేళనం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రసంగించిన నితిన్ నబీన్.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ఎండగట్టారు. కాంగ్రెస్ పార్టీ అంటే ముస్లింల పార్టీ అని స్వయంగా ముఖ్యమంత్రే ప్రకటించారని గుర్తు చేశారు. ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన బడ్జెట్ నిధులను మైనార్టీలకు బదలాయించారని ఆరోపించారు. రాష్ట్రంలో 77 వేల ఎకరాల భూమి వక్ఫ్ బోర్డుకు ఉందని గుర్తు చేశారు. ముస్లింల ఓట్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోందని విమర్శించారు నితిన్ నబీన్.రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో అనేక హిందూ దేవాలయాలను కూల్చారంటూ మండిపడ్డారు నితిన్ నబీన్. ఆలయాలపై రాజకీయం చేస్తే.. బీజేపీ చూస్తూ ఊరుకోదన్నారు. అవసరమైతే తాము ప్రాణ త్యాగా నికైనా సిద్ధమని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన విధానాలు మార్చుకోకపోతే.. ఎక్కువ రోజు లు ఉండబోదంటూ హెచ్చరించారు. ప్రధాని మోదీ.. మహిళలను లక్షాధికారులను చేయాలని చూస్తే.. రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు అధికమయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. అన్యాయాలను ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలని కార్యకర్తలకు నితిన్ నబీన్ సూచించారు.అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదని.. ఒక్క ఉచిత బస్సు ప్రయాణం తప్ప అని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పాలనలోనే కాదు.. బీఆర్ఎస్ పాలనలో సైతం పాలమూరుకు అన్యాయం జరిగిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటుతాయని.. చేతలు మాత్రం గడప కూడా దాటవని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో అవినీతి జరిగిందని చెప్పిన రేవంత్ రెడ్డి ఏ ఒక్కరి మీద చర్య తీసుకున్నారో చెప్పాలంటూ డిమాండ్ చేశారు.

# ఉగాది రోజున ఘనంగా

# గద్దర్ అవార్డుల పంపిణీ



**హైదరాబాద్, ఫిబ్రవరి 4:** తెలుగు సినీ పరిశ్రమకు తెలంగాణ ప్రభుత్వం పూర్తి ప్రాధాన్యత ఇస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. (బుధవారం) సచివాలయంలో గద్దర్ అవార్డుల జ్యూరీ సభ్యులతో డిప్యూటీ సీఎం కీలక సమావేశం నిర్వహించారు. హైదరాబాద్‌ను ఫిల్మ్ ఇండస్ట్రీకి కేంద్రంగా చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. అన్ని భాషల సినీ పరిశ్రమలు ఇక్కడికి విస్తరించేలా అనుకూల వాతావరణం కల్పిస్తామన్నారు. దీని ద్వారా సినీ రంగంలో యువత, టెక్నీషియన్లకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. సినీ ప్రపంచ మార్కెట్‌కు హైదరాబాద్ కేంద్రంగా మారుతుందని వెల్లడించారు.కళల ద్వారా సమాజానికి తన జీవితాన్ని అర్పించిన మహానుభావుడు ప్రజా గాయకుడు గద్దర్ అని అన్నారు. అందుకే గద్దర్ పేరు మీద సినిమా అవార్డులను ప్రారంభించి సినీ రంగాన్ని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ప్రతిభ, పారదర్శకత ఆధారంగానే అవార్డులు ఇవ్వాలని జ్యూరీ సభ్యులకు సూచించారు.

# ఘనంగా ముగిసిన వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



/ వస్తువా తెలంగాణాడైలీ న్యూస్ కంటోన్మెంట్ గత నెల 30 నుండి ఈ రోజు వరకు (4 వ తేదీ) నిర్వహించిన న్యూ బోయినపల్లి న్యూ సిటీ కాలనిలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం 24 వ బ్రహ్మోత్సవాలు ఘనంగా ముగిసాయి. చివరి రోజు ఈ రోజు మహా పూర్ణహూతి. శతఘటభిషేఖం. చక్రాస్నానం. పుష్ప యాగం రుత్విక్ సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాలకు. రథ యాత్ర కు సహకరించిన సుమంత్ రెడ్డి దంపతులను. కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్. బేగంపేట్ ఏసీపీ గోపాల కృష్ణ మూర్తి. సీఐ తిరుపతి రాజు. ఎస్ఐ శివ శంకర్. నంధిత. తాడబంద్ హనుమాన్ టెంపుల్ ఈవో నరేందర్ లను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు..ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానర్చకులు తిరుమల పవన్ కుమార్ స్వామి. ఆలయ కమిటీ అధ్యక్షులు అర్. నారాయణ. ఉపాధ్యక్షులు రామ్మోహన్ రావు. కార్యదర్శి యాదయ్య. ఉప కార్యదర్శి అత్మానంద రెడ్డి. కోశాధికారి లక్ష్మణ్. కార్యవర్గ సభ్యులు మోహన్ రావు.జగన్నాధం. నర్సింహా రావు. సాంబా శివ రావు. పెంటా రెడ్డి. ధర్మవీర్ పాల్గొన్నారు.

# రక్షణ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ప్రారంభించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

వస్తవా తెలంగాణా డైలీ న్యూస్ కంటోన్మెంట్ /.
రసూల్ పుర,అన్న నగర్ ప్రాంతాల్లో 20 సంవత్సరాలుగా మహిళా సాధికారతకు కృషి చేస్తూ మహిళలకు ఆరోగ్యం, చదువు పై అవగాహన కల్పిస్తూ వారు ఆర్థికాభివృద్ధి సాధించడం కోసం తోడ్పడుతున్న రక్షణ వెల్ఫేర్ సొసైటీ వారు అన్న నగర్ లో కంప్యూటర్ , స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పించడానికి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ బుధవారం హాజరై సెంటర్ ను ప్రారంభించారు.అనంతరం ఏర్పాటు చేసిన మీటింగ్ లో ఎమ్మెల్యే శ్రీగణేష్ మహిళల అభ్యున్నతికి కృషి చేస్తున్న రక్షణ సొసైటీ సంస్థ వారిని అభినందించారు. ఎన్నో ఏళ్ల నుంచి మహిళలకు వివిధ రంగాల్లో శిక్షణ ఇస్తున్న రక్షణ వెల్ఫేర్ సొసైటీ సంస్థ వారికి నియోజకవర్గంలో మహిళల అభ్యున్నతి



కోసం చేపట్టనున్న కార్యక్రమాలకు తన నుంచి ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా ప్రభుత్వం ద్వారా మరియు వ్యక్తిగతంగా తాను కూడా సహకారం అందిస్తానని చెప్పారు. సమాజంలో ప్రతి ఒక్కరూ ఇతరుల కోసం ఎంతో కొంత చేయాలని ముఖ్యంగా మహిళలు ఆర్థికాభివృద్ధి సాధిస్తే కుటుంబాలు బాగు పడతాయని, తద్వారా రాష్ట్రం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ మహమ్మారిని నిర్మూలిద్దాం





సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లాతారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో జువాలజీ విభాగము మరియు ఎన్ఎస్-ఎస్ విభాగాల ఆధ్వర్యంలో ప్రపంచ క్యాన్సర్ అవగాహన దినోత్సవం పురస్కరించుకొని క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రవీణ తెలిపినారు. ప్రస్తుత జీవన విధానంలో అనేక మార్పులు రావడం వల్ల అనేకమంది అతి ప్రమాదకరమైన క్యాన్సర్ బారిన పడుతున్నారని, ఈ వ్యాధిని పూర్తిగా నిర్మూలించవలసిన అవసరం ఉందని, అయితే ఈ వ్యాధిని ప్రాథమిక స్థాయిలోనే గుర్తిస్తే వ్యాధి తీవ్రత తక్కువగా ఉంటుందని, కావున మనము తరచుగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవలసి ఉంటుందని తెలిపినారు. క్యాన్సర్ వ్యాధికి వయస్సుతో సంబంధం లేదని ,ఈ వ్యాధిని దేశం నుండి తరిమి వేయవలసిన బాధ్యత మన అందరి పైన ఉందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో జీవశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ రమేష్, అధ్యాపకులు డాక్టర్ అనిత, డాక్టర్ మిథున్ కుమార్ రాథోడ్ ,ఇతర అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ సదయ కుమార్ ఇతర అధ్యాపక బృందము విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి పేదలకు వరం

## - మండల అధ్యక్షుడు మతి దశరథ్



చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి ఫిబ్రవరి 04
సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండల గ్రామాల అర్హులైన లబ్ధిదారులకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ ఆదేశానుసారం చౌటకూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బుధవారం లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు ఈ సందర్భంగా దశరథ్ మాట్లాడుతూ అనారోగ్యం ప్రమాదాలు ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న పార్టీల పార్టీలకు అతీతంగా పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ గొప్ప భరోసాగా నిలుస్తుందని అందోల్ అభివృద్ధిలో బాటలో నడుస్తుందని ఇప్పుడు జరిగే ఆందోల్ జోగిపేట మున్సిపల్ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తుందని ఇది ప్రజా ప్రభుత్వమని అన్నారు కార్యక్రమంలో సుభాష్ రెడ్డి ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి సర్పంచ్ చంటి గీతా రాణి, రమేష్ ఉప సర్పంచ్ మహేశ్వర్ మండల మైనార్టీ అధ్యక్షుడు ఎండి మౌలానా చెన్నం రెడ్డి నరహారెడ్డి శ్రీనివాస్ సురేష్ మహేష్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నన్ను పార్టీ మోసం చేసింది ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను ఆశీర్వదించండి అంటూ కన్నీరు పెట్టుకున్న 2వ వార్డ్ అభ్యర్థి సాయి భాష





సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్
సంగారెడ్డి జిల్లాలో మున్సిపాలిటీ ఎన్నికలలోని 2వ వార్డ్ నుండి బిఆర్ఎస్ పార్టీ టికెట్ నీకే ఇవ్వడం జరుగుతుంది పనిచేసుకోమని చెప్పారు, మూడో తేదీన రెండు గంటల 40 నిమిషాల వరకు కూడా అదే మాట చెప్పుకుంటూ వచ్చారు, తీరా చూస్తే ఇంకో వ్యక్తికి ఇవ్వడం జరిగింది. సంగారెడ్డిలో రాజ కీయాలు ఎంత నీచంగా దిగజారాయి అంటూ సాయి భాష తీవ్రంగా ఆవేదన గురై కన్నీటి పర్వతం అయ్యారు స్వతంత్ర అభ్య ర్థిగా బరిలో ఉండి రెండో వార్డ్ లో గెలిచి తీరుతానని అన్నారు టిఆర్ఎస్ పార్టీ అన్యాయం చేసిన ప్రజలు అన్యాయం చెయ్యరు, ప్రజలు ఓటు వేసి నన్ను ఆదరిస్తారని అన్నారు డబ్బు లేదని కారణంతో నాకు బి ఆర్ఎస్ పార్టీ బి ఫామ్ ఇవ్వలేదని అన్నారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ స్కూల్ కాంపౌండ్ వాల్ పనులకు సర్పంచ్ గీతా రాణి రమేష్ శంకుస్థాపన



చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి ఫిబ్రవరి 04
చౌటకూర్ మండలంలోని సుల్తాన్పూర్ గ్రామంలో అంబేద్కర్ నుండి హనుమాన్ టెంపుల్ వరకు ఉన్న గృహాలకు అండర్ గ్రౌండ్ పనులకు గ్రామ సర్పంచ్ చంటి గీతా రాణి, రమేష్. శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా అన్ని సమస్యలను పరిష్కరిస్తానని రోడ్లు మంచినీటి సమస్యలను తీరుస్తానని హామీ ఇచ్చారు చాలా కాలంగా డ్రైనేజీ సమస్యతో ఇబ్బంది పడుతున్న గ్రామస్తులకు నూతన డ్రైనేజీ పనులు ప్రారంభించడంతో వారు ఆనందం వ్యక్తం చేశారు గ్రామంలో ఎలాంటి సమస్యలున్న తమ దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నత్తి దశరథ్ ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, సంజయ్ మైపాల్ రెడ్డి బాలయ్య లింగారెడ్డి రాజశేఖర్ మహేష్ కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# బడ్జెట్ పాఠశాలలను కార్పొరేట్ ఫీజులతో చూడొద్దు

## - ట్రస్మా అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి

కూకట్ పల్లి ఫిబ్రవరి 04 (వాస్తవ తెలంగాణ)
ట్రస్మా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యవర్గ సమావేశం ఓల్డ్ బోయిన్పల్లి లోని గ్రీన్ వుడ్ పాఠశాలలో జరిగింది.బడ్జెట్ పాఠశాలలను కార్పోరేట్ పాఠశాలలతో పోల్చి చూడవద్దని తెలంగాణ రాష్ట్ర గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం (ట్రస్మా ) రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఫీజు రెగ్యులేషన్ కమిటీని తీసుకురావడంలో తప్పు లేదని కానీ కార్పొరేట్ ఫీజులను పరిగణలోకి తీసుకోవడమే బాధాకరమన్నారు. సామాన్యుల పిల్లలంతా బడ్జెట్ పాఠశాలల్లోనే చదువుతున్నారన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలన్నారు. ఇక్కడి పాఠశాలల్లో ఫీజులు



అత్యధికంగా ఉండవని గుర్తు చేశారు. ప్రొఫెషనల్ టాక్స్, ట్రేడ్ టాక్స్ పేరుట ఇబ్బందులకు గురి చేయొద్దని విజ్ఞప్తి చేశారు. సమాచార హక్కు చట్టం పేరుతో, విద్యార్థి సంఘాల పేరుతో, ఇతర సంఘాల పేర్లతో పాఠశాలల నిర్వాహకులను ఇబ్బందులకు గురి చేస్తున్న వారి నుంచి రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని విజ్ఞప్తి చేశారు. తమ సమస్యల పరిష్కారం పై ప్రభుత్వం దృష్టి సారించకపోతే ఆందోళనకు కూడా సిద్ధమవుతామని హెచ్చరి ంచారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర క్యాలెండర్ ను, విద్యా సంస్థలకు సంబంధించిన పూర్తిస్థాయి జీవోలతో రూపొందించిన డైరీ ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం అసోసియేట్ అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి, కోశాధికారి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బిర్రు ఆంజనేయులు, కోశాధికారి గిరిబాబు, బాలానగర్ మండల అధ్యక్షులు రమేష్ రెడ్డి, జిల్లాలోని వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు, జిల్లా బాధ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నందికొండ మున్సిపాలిటీ అభివృద్ధి ఘనత బీఆర్ఎస్‌దే : మాజీ ఎమ్మెల్యే నోముల భగత్

**నందికొండ, ఫిబ్రవరి 04 :** నాగార్జునసాగర్‌ను నందికొండ మున్సిపాలిటీగా చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీదేనని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. నందికొండ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు 1వ వార్డులో శ్రావణి, 2వ వార్డులో ఫణి, 3వ వార్డులో హర్ష, 4వ వార్డులో ఎల్.అన్నపూర్ణ, 5వ వార్డులో పెద్దయ్య, 6వ వార్డులో సపావత్ చంద్రమౌళి, 7వ వార్డులో సయ్యద్ షాహిదాబేగం, 8వ వార్డులో నకిరేకంటి రమణ, 9వ వార్డులో బత్తుల శేఖర్ బాబు, 10 వార్డులో కోడ సరోజ, 11వ వార్డులో హిరేకార్ రమేష్, 12వ వార్డులో ఎర్ర మంజుశ్రీలతో కలిసి పూజా కార్యక్రమం నిర్వహించి ఎన్నికల ప్రచారంను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గ్రామ పంచాయితీ కూడా కానీ నాగార్జునసాగర్‌ను బీఆర్ఎస్ పార్టీ నందికొండ మున్సిపాలిటీగా చేసి ప్రత్యేక నిధులతో అనేక అభివృద్ధి పనులను చేపట్టిందన్నారు.తోనే సాధ్యమని, కావునా మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు ప్రజలు ఓటు వేసి ఆశీర్వదించాల్సిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చెన్ను సుందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎక్కులూరి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ శ్రేణులు, ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ బడ్జెట్లో దళితులకు ప్రత్యేక నిధులు కేటాయించాలి

**ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ కమిటీ సభ్యులు కాశపాగ ఇమ్మయ్య**

చౌటకూర్// వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి ఫిబ్రవరి 04
కేంద్ర బడ్జెట్లో దళితులకు ప్రత్యేక ప్యాకేజీ కేటాయించక పోవడంతో మరోసారి బిజెపి పార్టీ దళితుల వ్యతిరేక పార్టీ అని రుజువైంది. ఇ సందర్భంగా సంగారెడ్డి జిల్లా ఎస్సి ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మనిటరింగ్ కమిటీ సభ్యులు కాశపాగ ఇమ్మయ్య మాట్లాడుతు2026 ఊ 27 ఫిబ్రవరి 1 నాడు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో దళితులకు ప్రత్యేక ప్యాకేజీ కేటాయించకపోవడాన్ని దళిత సంఘాలుగా మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పెంచి సంక్షేమ పథకాలు అమలు చేయాలని దళిత సంఘాలుగా పార్లమెంట్ సమావేశాల సందర్భంగా వినతి పత్రాలు ఇచ్చినప్పటికిని కేంద్ర ప్రభుత్వం వాటిని పట్టించుకోకుండా దళితులను ఈ బడ్జెట్లో చిన్న చూపు చూస్తుందని వారు అన్నారు. భూమి లేని నిరుపేదలకు భూమిని ఇచ్చి వారి భూమి సాగు కోసం కావలసిన బోర్లు కరెంటు సౌకర్యాలు కల్పించడం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీ కేటాయించి వారికి ఉపాధి



కల్పించాలని వారు డిమాండ్ చేశారు . కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో దళితులకు వయోపరిమితో పాటు మెరిట్ సౌకర్యాన్ని కూడా తగ్గించి వారికి అర్హులుగా ప్రకటించాలని కోరుకుంటున్నాం. అలాగే విదేశీ విద్య కోసం ప్యాకేజీని పెంచి దళితుల్లో ఉన్న వికలాంగులకు దివ్యాంగులకు కేంద్ర ప్రభుత్వ రిజర్వేషన్లు పెంచాలని వారు డిమాండ్ చేశారు. దళిత సంఘాల నాయకులు పొట్టిపల్లి మొగులయ్య. మాట్లాడుతు దళితులలో ఉన్న ఒంటరి మహిళలకు కేంద్ర ప్రభుత్వం ప్రతినెల 10 వేల రూపాయలు పెన్షన్ రూపంలో ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద దళితులకు ఉచితంగా ఇండ్లు నిర్మించి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. దేశంలో పలు రాష్ట్రాల్లో దళితుల మీద జరుగుతున్న జాడులను అరికట్టడం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇ కార్యక్రమం లో నక్క సూర్య కుమార్. అరిటిక్యాలశంకరయ్య. పొట్టిగాళ్ల మోహన్ పాల్గొన్నారు

# అలియాబాద్ మున్సిపాలిటీలో జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు.







**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...**
మేడ్చల్ నియోజకవర్గంలోని అలియాబాద్ మున్సిపాలిటీలో జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో భాగంగా మేడ్చల్--మల్కాజ్‌గిరి పార్లమెంటరీ ఇంచార్జి, రాష్ట్ర మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రచారనికి వచ్చిన సందర్భంగా డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రెశ్ యాదవ్ , కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి మంత్రి వర్యులకు ఘన స్వాగతం పలికారుఅలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన భారీ రోడ్‌షోలో కాంగ్రెస్ పార్టీ జెండాలతో వీధులు మార్మోగిపోయాయి. ప్రజల నుంచి వెల్లువెత్తిన మద్దతు కాంగ్రెస్ పార్టీపై ఉన్న విశ్వాసానికి నిదర్శనంగా నిలిచింది. ఈ సందర్భంగా మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, గత పాలకుల నిర్లక్ష్యం వల్ల అలియాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి వెనుకబడిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రైతులు, కార్మికులు, మహిళలు, యువతకు ఉపయోగపడే పథకాలను అమలు చేస్తూ ప్రజా ప్రభుత్వంగా ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో ప్రత్యక్ష మార్పు తీసుకువచ్చాయని, దీనిని కార్యకర్తలు ప్రతి గడపకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి, అలియాబాద్,మూడు చింతలపల్లి ఎల్లంపేట్, మున్సిపాలిటీల పై కాంగ్రెస్ జెండా ఎగరవేయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తదని ఆయన స్పష్టంగా పేర్కొన్నారు.ఈ ఎన్నికలు కేవలం మున్సిపల్ ఎన్నికలు మాత్రమే కాదని, ప్రజల పక్షాన నిలిచే కాంగ్రెస్ పార్టీకి -- ప్రజా వ్యతిరేక శక్తులకు మధ్య జరుగుతున్న పోరాటమని అన్నారు. అలియాబాద్, మూడు చింతలపల్లి, ఎల్లంపేట్ మున్సిపాలిటీల చైర్మన్ పదవిని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుని, నిజమైన అభివృద్ధి పాలనకు నాంది పలకాలని కార్యకర్తలకు మంత్రి వర్యులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కూకట్ పల్లి లో ఓ వ్యక్తి ఆత్మహత్య



**కూకట్ పల్లి ఫిబ్రవరి 04 (వాస్తవ తెలంగాణ)** కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జీవితంపై విరక్తి చెందిన ఓ వ్యక్తి ఆత్మహత్య పాల్పడ్డాడు కూకట్ పల్లి పోలీస్ లు తెలిపిన వివరాల ప్రకారం కూకట్ పల్లి ప్రశాంత్ నగర్ లో నివాసం ఉండే పి. శ్రీనివాస్ (40) ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం స్నేహితుడు కి ఉద్యోగానికి వెళుతున్నాను అని చెప్పి వెళ్ళడంతో తాను కూడా ఉద్యోగానికి వెళుతున్నాను చెప్పాడు అని. సాయంత్రం స్నేహితుడు ఇంటికి వచ్చి చూడగా సీలింగ్ ఫ్యాన్ కు ఉరేసుకుని కనిపించాడు తెలిపారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# గెలుపే ధ్యేయంగా 12వ వార్డు లో దండు రాజేశ్వర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారం



**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;**
శంకర్ పల్లి మున్సిపల్ ఎన్నిక లో పట్టణములోని 12వ వార్డులో కౌన్సిలర్ గా కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న దండు రాజేశ్వర్ గెలుపే ధ్యేయంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. బుధవారం ఆయన గీతా మందిర్ వీధి ప్రాంతాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. శంకర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వై. ప్రకాష్ గుప్తా దండు రాజేశ్వర్ కు తోడుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా దండు రాజేశ్వర్ మాట్లాడుతూ కాలనీ ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ తాగునీరు, పారిశుద్ధ్యం, డ్రైనేజీ, రహదారుల వంటి సమస్యలపై నిరంతరం పోరాడుతానని చెప్పారు. ప్రజలకు ఏమైనా సమస్యలు వస్తే అధికారులు దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. గెలుపే లక్ష్యంగా ఆయన కాంగ్రెస్ పార్టీ తరఫునుండి అభ్యర్థిగా పోటీలో ఉన్నారు. చేతి గుర్తుకు ఓటు వేసి తనను ఓటర్లు కౌన్సిలర్ గా గెలిపించాలని కోరారు. ఆయన వెంట అధిక సంఖ్యలో పుర ప్రముఖులు, శంకర్పల్లి మాజీ వైస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, శంకర్పల్లి మాజీ జెడ్పిటిసి, మార్కెట్ కమిటీ చైర్మన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి, బెజ్జం రాజేశ్వర్, దిడిగే అనంతయ్య, దండు మోహన్, మిరియాల శ్రీనివాస్, ఉన్నారు.

# వృద్ధ మహిళ హత్య కేసు ను ఛేదించిన దుండిగల్ పోలీసులు

**- ప్రతి వీధులలో సీసీ కెమెరా లను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలి**

**- ఏసీపీ శంకర్ రెడ్డి**

**దుండిగల్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...**
దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో సంచలనం సృష్టించిన వృద్ధ మహిళ హత్య కేసును పోలీసులు కేవలం ఒక్క రోజులోనే ఛేదించి నిందితురాలిని అరెస్టు చేయడం జరిగింది. ఈ కేసు వివరాలను బుధవారం దుండిగల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మేడ్చల్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏ సీ పీ) శంకర్ రెడ్డి వివరించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...చర్చ్ గాగిలాపూర్ గ్రామానికి చెందిన చిన్నబట్టిని సుశీలమ్మ (85) అనే వృద్ధ మహిళ హత్యకు గురైంది. ఈ ఘటనకు సంబంధించి అదే గ్రామానికి చెందిన పి. కవిత (36) అనే మహిళను నిందితురాలిగా గుర్తించి పోలీసులు అరెస్టు చేశారు. నిందితురాలు గత 15 రోజులుగా మృతురాలి ఇంట్లో పనిమనిషిగా పనిచేస్తూ ఆమె నమ్మకస్తురాలుగా ఉందని విచారణలో వెల్లడించారు.ఫిబ్రవరి 2న మధ్యాహ్న సమయంలో వృద్ధ మహిళ ఇంట్లో ఒంటరిగా ఉన్న వేళ, ఆమెపై దాడి చేసి హత్య చేసిన నిందితురాలు, అనంతరం బంగారు చెవి కమ్మలు, ఉంగరాన్ని తీసుకువెళ్లినట్లు పోలీసులు తెలిపారు. దొంగిలించిన ఆభరణాలను స్థానిక ఆభరణాల దుకాణంలో విక్రయించినట్లు దర్యాప్తులో నిర్ధారణ అయిందన్నారు

**సీసీ కెమెరాలదే ప్రధాన పాత్ర**

ఈ కేసు ఛేదన లో సీసీ కెమెరాల ఫుటేజ్ కీలక పాత్ర పోషించిందని ఏసీపీ శంకర్ రెడ్డి తెలిపారు. చర్చ్ గాగిలాపూర్ లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ఆధారంగా నిందితురాలి కదలికలను గుర్తించిన పోలీసులు, సీసీఎస్, ఎస్‌వోటీ బృందాల సహకారంతో దర్యాప్తును వేగవంతం చేసి ఆమెను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు.నిందితురాలిని బుధవారం రాత్రి కోర్టు లో హాజర పరుస్తామని అన్నారు.ఆమె వద్ద నుంచి ఒక జత బంగారు చెవి కమ్మలు, ఉంగరం, మొబైల్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

**నలే నేటి భద్రతకు బాటలు!**

వృద్ధ మహిళ హత్య జరిగిన ప్రాంతానికి సమీపంలో, మేరీమాత చర్చి వద్ద ఐదేళ్ల క్రితం కూడా ఒక హత్య జరిగిన విషయం గుర్తు చేస్తూ, అప్పట్లోనే భద్రతను మరింత పటిష్టం చేయాలనే ఉద్దేశంతో స్థానిక నివాసి శ్రీకర్ రెడ్డికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించినట్లు ఏసీపీ తెలిపారు. ఆయన స్పందించి కెమెరాలు ఏర్పాటు చేయడం వల్లే నేటి ఘటనలో స్పష్టమైన దృశ్యాలు లభించి, కేసు వేగంగా ఛేదించగలిగామని చెప్పారు.
ఈ సందర్భంగా శ్రీకర్ రెడ్డిని ప్రత్యేకంగా ఆహ్వానించి, శాలువాతో సత్కరించి ప్రశంసాపత్రం అందజేశారు.

**ఏ సి పి ప్రజలకు తెలిపిన ముఖ్య సూచనలు**

ఇళ్లలో పనికి పెట్టుకునే వారి పూర్తి వివరాలు తప్పనిసరిగా తెలుసుకోవాలన్నారు. వారి నేపథ్యాన్ని ముందుగానే నిర్ధారించుకోవాలని ఏసీపీ శంకర్ రెడ్డి ప్రజలకు సూచించారు. అలాగే పనివారితో వ్యక్తిగత విషయాలు, విలువైన సమాచారం షేర్ చేసుకోవడం ప్రమాదకరమని హెచ్చరించారు. షాపులు, అపార్ట్‌మెంట్లు, పెద్ద భవనాల యజమానులు తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచిం చారు."ఇది కేవలం పోలీసులకు సహకారం మాత్రమే కాదు... మన కుటుంబం, పరిసరాల భద్రతను మనమే రక్షించుకున్నట్లు అవుతుందని అన్నారు.







**పోలీసులకు అభినందనలు... రివార్డుల హామీ**

ఈ క్లిష్టమైన కేసును చాకచక్యంగా, వేగంగా ఛేదించి నిందితురాలిని అదుపులోకి తీసుకున్న దుండిగల్ పోలీసులను ఏసీపీ శంకర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. కేసు దర్యాప్తులో ప్రతిభ చూపిన అధికారులకు, సిబ్బందికి తగిన రివార్డులు అందజేసేందుకు ఉన్నతాధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కేసు దర్యాప్తులో దుండిగల్ ఎస్ హెచ్ ఓ పి. సతీశ్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ డా. దళ్ నాయుడు, ఇన్‌స్పెక్టర్ సుందర్ రెడ్డి, ఎస్ఐలు టి. శంకర్, రాజేష్, శ్రీనివాసరావు, కే. రంజిత్ రెడ్డి, డీఎన్ ఈశ్వర్‌తో పాటు దుండిగల్ పోలీస్ సిబ్బంది సమిష్టిగా పనిచేశారని తెలిపారు.

# గెలుపే ధ్యేయంగా 13వ వార్డు లో దేవత సాయికిరణ్ ఎన్నికల ఇంటింటి ప్రచారం






**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** తూప్రాన్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో తూప్రాన్ పట్టణములోని 13వ వార్డులో కౌన్సిలర్ గా భారతీయ జనతా పార్టీ నుండి పోటీ చేస్తున్న ప్రముఖ న్యాయవాది దేవత సాయికిరణ్ గెలుపే ధ్యేయంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. బుధవారం ఆయన 13 వ వార్డు లోని పలు కాలనీలలో జోరుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.వీరికి తోడుగా కాలనీ వాసులు, పార్టీ నాయకులు ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా న్యాయవాది దేవత సాయికిరణ్ మాట్లాడుతూ తను కాలనీ వ్యక్తి గా సమస్యలు తెలిసిన వ్యక్తి గా అందరికీ అందుబాటులో వుండే విదంగా కాలనీ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ తాగునీరు, పారిశుద్ధ్యం, డ్రైనేజీ, రహదారుల వంటి సమస్యలపై నిరంతరం పోరాడుతానని చెప్పారు. ప్రజలకు ఏమైనా సమస్యలు వస్తే అధికారులు దృష్టికి తీసుకెళ్లి వాటిని వెంటనే పరిష్కారశీ అయ్యే విదంగా కృషి చేస్తానని అన్నారు. గెలుపే లక్ష్యంగా ఆయన భారతీయ జనతా పార్టీ తరఫునుండి అభ్యర్థిగా పోటీలో ఉన్నానని 13 వ వార్డు ప్రజలు అందరు కమలం పువ్వు గుర్తు కు ఓటు వేసి తనను ఓటర్లు కౌన్సిలర్ గా భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు.

# రాజరాజేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.**
మేడ్చల్ పరిధిలోని అద్వెల్లి లో శ్రీ రాజరాజేశ్వర స్వామివారి కల్యాణ మహోత్సవంలో భాగంగా బుధవారం ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు స్వామివారి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ ఈ సందర్భంగా వారు స్వామివారి కళ్యాణం తిలకించి ఆ రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది, అనంతరం ఈ కళ్యాణ మహోత్సవానికి హాజరైన జగద్గురు హంపి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామివారి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది, ఈ సందర్భంగా స్వామివారు శాలువాతో సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు..ఈ కార్యక్రమంలో మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి , ఆలయ ధర్మకర్త రొయ్యలపల్లి మల్లేష్ గౌడ్ ఇతర ప్రజాప్రతినిధులు, భక్తులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





## 13 వా వార్డు అభివృద్ధి కావాలంటే బీజేపీ పార్టీ కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి

**- బీజేపీ పార్టీ అభ్యర్థి ఆర్. సతీష్ కుమార్ (నరేష్ కుమార్)**



**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** శంకర్పల్లి మున్సిపల్ 13వ వార్డు ప్రజలందరికీ బిజెపి పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆర్ సతీష్ కుమార్, ( నరేష్ కుమార్ ) నమస్కారాలు. ఈరోజు ఎన్నికల ప్రచారంలోని భాగంగా 13వ వార్డు పరిధిలోని హనుమాన్ నగర్ లోని ఓటర్లను గాయత్రి గారిని మరియు చిట్టీ బాబు తదితరులను కలిసి బిజెపి పార్టీ కమలం గుర్తుకు ఓటు వేయాలని కోరడం జరిగింది. నరేంద్ర మోడీ దేశ ప్రధాని భారత దేశ కీర్తి ప్రతిష్టల కోసం చేస్తున్న అహర్నిశల కృషిని వివరించడం జరిగింది. గత అయిదారు సంవత్సరాలుగా ఉచిత రేషన్ బియ్యం ఫ్రీగా అందించిన ఏకైక పార్టీ బిజెపి ప్రభుత్వం. భారతదేశం అనగానే బీజేపీ పార్టీని గొప్ప పార్టీగా ప్రజలందరూ ఆదరిస్తున్నారు. అలాగే బీజేపీ ప్రభుత్వం ఆయన్లో అన్ని కులాల అతితంగా హిందు, ముస్లిం, సిక్కు, క్రిస్టియన్లు అందరికి సమాన న్యాయం చేస్తుందని పేర్కొన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో కూడా 13వ వార్డు అభ్యర్థిగా పోటీ చేస్తున్న నరేష్ కుమార్ గారి నీ ఆశీర్వదించి కమలం గుర్తుకు ఓటు వేసి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని కోరుతున్నానని తెలిపారు. ప్రజల సమస్యలకోసం పోరాటాలు, ధర్నాలు, సేవ చేసే వారికే ఓటు వేయాలని నరేష్ కుమార్ కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో వేనేంద్ర చారి, రవి యాదవ్, కార్తీక్, వైభవ్ చందు, తదితరులు పాల్గొన్నారు

## సనాతన ధర్మం మీద జరుగుతున్న దాడులను సహించం : బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్



**మహబూబ్ నగర్:** తెలంగాణ రాష్ట్రంలో సనాతన ధర్మం మీద జరుగుతున్న దాడులను సహించమని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ హెచ్చరించారు. హిందూ దేవాలయాలపై దాడులు జరుగుతున్నా కాంగ్రెస్ సర్కారు నోరు మెదపట్లేదని, హిందువుల మనోభావాలు దెబ్బతీస్తూ ఆలయ భూములు ఆక్రమిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడైన తర్వాత మొదటి సారి తెలంగాణలో పర్యటించారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మహబూబ్ నగర్?లో నిర్వహించిన బీజేపీ విజయ సంకల్ప సమ్మేళానికి హాజరయ్యారు.
వారి ఓట్ల కోసం కాంగ్రెస్ ఆరాటం : తెలంగాణ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నానని, తెలంగాణ ఉద్యమంలో పోరాడిన వీరులకు నమస్కరిస్తున్నానని తెలిపారు. కొన్ని వర్గాలను సంతృప్తపరచడానికి కాంగ్రెస్ నేతలు ప్రయత్నం చేస్తున్నారని, ముస్లిం ఓటు బ్యాంకు కోసం కాంగ్రెస్ నేతలు ఆరాటపడుతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పాలనలో బలహీనవర్గాలకు ఎలాంటి న్యాయం జరగలేదని విమర్శించారు. వక్ఫ్ బోర్డును బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ సర్కారు యత్నిస్తోందని, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాల నిధుల్లో ప్రభుత్వం కోతపెడుతోందని ఆరోపించారు.సనాతన ధర్మం మీద జరుగుతున్న దాడులను సహించం : బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ (జుం)బిల్లుల మంజూరుకు ఆర్ఆర్ ట్యాక్స్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని, ఎన్నికల హామీలను ప్రభుత్వం తుంగలో తొక్కిందని, రైతు భరోసా, రుణమాఫీ, వ్యవసాయ కూలీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ఆరోపించారు. ఎస్సీలు, ఆదివాసీలు, బీసీలను ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. అన్ని వర్గాలకు న్యాయం జరగాలంటే బీజేపీని గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో కమీషన్ల పేరుతో ఆర్ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. అభివృద్ధి పనులు, బిల్లుల మంజూరుకు ఆర్ఆర్ ట్యాక్స్ కట్టాల్సిన దుస్థితి వచ్చిందని, బీజేపీకి అధికారం అప్పగించి అవినీతి, కమీషన్ల ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలించాలని పిలుపునిచ్చారు.పురపోరులో బీజేపీకి భారీ విజయం అందించాలి : తెలంగాణకు సముచిత స్థాయిలో కేంద్రం నిధులు మంజూరు చేస్తోందని, తెలంగాణలో రైల్వేకు రూ.5400 కోట్లకు పైగా కేటాయించిందని అన్నారు. తెలంగాణకు మూడు హైస్పీడ్ రైల్ కారిడార్లు కేటాయించిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో రెండు పారిశ్రామిక కారిడార్ల నిర్మాణం జరుగుతోందని, ప్రపంచవ్యాప్తంగా ప్రధాని మోదీ ప్రభుత్వం పట్ల ఆదరణ పెరుగుతోందని తెలిపారు. పంచాయతీ నుంచి పార్లమెంటు వరకు గెలుపు లక్ష్యంగా పని చేయాలని నితిన్ నబీన్ పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి భారీ విజయం అందించాలని కార్యకర్తలకు, ఓటర్లను ఆయన కోరారు."రాష్ట్రంలో కమీషన్ల పేరుతో ఆర్ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారు. అభివృద్ధి పనులు, బిల్లుల మంజూరుకు ఆర్ఆర్ ట్యాక్స్ కట్టాల్సిన దుస్థితి. అవినీతి, కమీషన్ల ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలించాలి. తెలంగాణకు సముచిత స్థాయిలో కేంద్రం నిధులు మంజూరు చేస్తోంది. తెలంగాణలో రైల్వేకు రూ.5400 కోట్లకు పైగా కేటాయించింది. తెలంగాణకు మూడు హైస్పీడ్ రైల్ కారిడార్లు కేటాయించింది. రాష్ట్రంలో రెండు పారిశ్రామిక కారిడార్ల నిర్మాణం జరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా మోదీ ప్రభుత్వం పట్ల ఆదరణ పెరుగుతోంది. ఈయూతో ఒప్పందం చేసుకుని దేశాభివృద్ధికి పాల్పడుతోంది. భారత్‌పై విధించిన టారిఫ్‌లను అమెరికా తగ్గించింది. పంచాయతీ నుంచి పార్లమెంటు వరకు గెలుపు లక్ష్యంగా పని చేయాలి. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి భారీ విజయం అందించాలి."– నితిన్ నబీన్, బీజేపీ జాతీయ అధ్యక్షుడుబీజేపీ అభ్యర్థులను గెలిపించాలి : ఫోన్ ట్యాపింగ్ కేసు డెయిలీ సీరియల్‌లా మారిందని, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు దొందూ దొందేనని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. తెలంగాణ అభివృద్ధికి మోదీ నేతృత్వంలో బీజేపీ జెండా ఎగరాలని, మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. పాలమూరు జిల్లాలో రైల్వే ఎలివేటెడ్ కారిడార్ ఏర్పాటు చేస్తున్నామని, రూ.50 వేల కోట్లు రైల్వే ఎలివేటెడ్ కారిడార్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.కమల దళపతికి ఘనస్వాగతం : శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న నితిన్ నబీన్?కు స్వాగతం పలికిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, ఎంపీలు లక్ష్మణ్, ఈటల, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రఘునందన్ రావు, ఎమ్మెల్సీలు అంజిరెడ్డి, ఏవియన్ రెడ్డి ఘనస్వాగతం పలికారు.

# 10వ తరగతి ప్రత్యేక తరగతి పరిశీలన ఎన్.శంకర్

**మండల విద్యాధికాలి**





**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్**
సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం బుధవారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంకటాపూర్ లో 10వ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతి సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు, 10వ తరగతి విద్యార్థుల విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపరచడం మరియు రాబోయే ఎస్ఎస్‌సీ పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు గాను, మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించబడుతున్నాయని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. వెంకటాపూర్ పాఠశాల 10వ తరగతి పరిశీలించి,చదువులో వెనుకబడిన విద్యార్థుల గుర్తించి వారికి పై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు, విద్యార్థులు కూడా సమయాన్ని వృథా చేయకుండా,మునుపటి ప్రశ్నపత్రాలను సాధన చేస్తూ పరీక్షల పట్ల భయం పోగొట్టుకోవాలని, ప్రణాళిక ప్రకారం చదవాలని,మంచి పౌష్టికాహారం తీసుకోవాలని సూచించడం జరిగిందని తెలిపారు.మండలంలోని అన్ని పాఠశాలల్లో 100% ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి హెచ్.ఎం వెంకటపద్మ, టీచర్స్, సిఆర్పి రాజేశ్వర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

# శంకర్ పల్లి మండలంలోని మహాలింగాపురం, కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు హార్ట్ టు హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎగ్జామ్ కిట్ల పంపిణీ





**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్:**
శంకర్ పల్లి మండలంలోని మహాలింగాపురం, కొత్తపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న 45 మంది విద్యార్థిని విద్యార్థులకు హార్ట్ టు హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎగ్జామ్ కిట్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు మూడే రవి నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు సహాయపడటం ఆనందంగా ఉంటుందన్నారు. అందుకోసం దాతలు బి. గణేష్ రావు( డిప్యూటీ సెక్రటరీ విద్యుత్ శాఖ) సహకారంతో మహాలింగాపురం ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న 31 మంది విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేయడం జరిగిందన్నారు. అలాగే హేమావతి( విద్యుత్ శాఖ వారి) కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు కూడా పరీక్ష సామాగ్రి పదవ తరగతి విద్యార్థులకు అందించడం జరిగిందని తెలిపారు. దాతలు సహకారంతో ఈ రెండు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 45 మంది పదవ తరగతి విద్యార్థులకు కొన్ని సంవత్సరాలుగా ట్రస్టు నుంచి పుస్తకాలు, వార్షిక ఫీజులు చెల్లింపు జరుగుతున్నదని చెప్పారు. బుధవారం పబ్లిక్ పరీక్షల్లో అవసరం ఉన్న ఎక్సమ్ ప్యాడ్, జామెట్రీ బాక్స్, లాంగ్ స్కేల్, బాల్ పెన్, పెన్సిల్, షాప్నర్, ఎరేజర్ అందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సామాగ్రి అబ్జర్వేషన్ దాతలకు రాష్ట్ర అధ్యక్షులు మూడే రవి నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సీతాలక్ష్మి, రే హాన, అనుపమ,పద్మ,గీతాంజలి, అంజయ్య, మల్లికార్జున్, పాల్గొన్నారు.

# అక్రమ మట్టి మాఫియా పై సీఐ రంగాకృష్ణ ఉక్కు పాదం

**- 6 టిప్పర్ లారీలు,1 హిటాచి సిజ్.**





**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :**
మనోహరాబాద్ మండల కేంద్రం శివారులోని తుమ్మకుంట ప్రాంతం నుండి యదేచ్ఛగా కొందరు అక్రమార్కులు విచ్చలవిడిగా వాల్టా చట్టానికి, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ లక్షలు సొమ్ము చేసుకుంటున్నారు, రాత్రి వేళల్లో ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టను సారంగా మట్టి తవ్వకాలు చేస్తున్నారనే పక్కా సమాచారంతో సీఐ రంగా కృష్ణ తన సిబ్బందితో కలిసి 6 టిప్పర్ లారీలు, 1 హిటాచి ని పట్టుకొని సిజ్ చేసి పోలీస్ స్టేషన్ తరలించారు, అక్రమంగా రాత్రి వేళల్లో గుట్టుచప్పుడు కాకుండా కొందరి నాయకుల అండదండలతో మట్టి తవ్వకాలు చేపట్టిన వాహన డ్రైవర్లపై, వాహన యజమానులపై కేసులు నమోదు చేసిన పోలీసులు, ప్రకృతి సంపదను, ప్రభుత్వ ఆదాయని గండి కొట్టద్దని మండలంలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు అక్రమ కార్యక్రమాలు చేపట్టవద్దని, చేపట్టిన అట్టి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని తూప్రాన్ సీఐ రంగా కృష్ణ హెచ్చరించారు.

# శంకర్ పల్లి మండలం మోకిలా గ్రామంలో భద్రత పై పోలీసుల అవగాహన కార్యక్రమం





**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్:**
ఇటీవల జరుగుతున్న దొంగతనాలను నివారించడానికి, నివాస ప్రాంతాలలో భద్రతా చర్యలను పెంపొందించడానికి మోకిలా పోలీసులు మోకిలలోని రవీందర్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో బుధవారం భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు, సమావేశంలో మోకిలా, శంకర్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని గేటెడ్ కమ్యూనిటీ విల్లాలు, గేటెడ్ అపార్ట్మెంట్ల అధ్యక్షులు, ఐసోలేటెడ్ విల్లాల యజమానులు, సెక్యూరిటీ ఇంచార్జ్, భద్రత సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చేవెళ్ల జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కిషన్ సభను ఉద్దేశించి మాట్లాడుతూ దొంగతనాలను అరికట్టడంలో, నివాసతుల భద్రతను నిర్ధారించడంలో సమిష్టి బాధ్యత మరియు నివారణనిగా యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. బలమైన భద్రత చర్యలు తీసుకోవాలని సూచించారు, స్థానిక పోలీసులతో సమన్వయాన్ని మెరుగుపరుచుకోవాలని మరియు ప్రవేశ, బయటకు వెళ్లే పాయింట్లను కఠినంగా పర్యవేక్షించాలని డిసిపి అన్నారు. ఈ కార్యక్రమంలో మోకిలా, శంకర్ పల్లి సిఐలు వీరబాబు, శ్రీనివాస్ గౌడ్ ఆయా పోలీస్ స్టేషన్లో ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# మండల స్థాయి నుండి జిల్లా స్థాయికి ఎదిగిన గౌతోజీగూడ కబడ్డీ జట్టు.






కబడ్డీ జట్టు సభ్యులకు క్రీడా దుస్తుల పంపిణి : పంచమి రేణుకుమార్

మనోహరాబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :
సీఎం కప్ మనోహరాబాద్ మండల స్థాయి కబడ్డీ పోటీలలో విజేత గా నిలిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన గౌతోజిగూడ కబడ్డీ జట్టు సభ్యులకు జిల్లా ఉప సర్పంచ్ ల ఫోరమ్ మాజీ అధ్యక్షులు పంచమి రేణుకుమార్ తన స్వంత నిధులతో క్రీడా దుస్తులను అందచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా స్థాయి సీఎం కప్ పోటీలలో విజయం సాధించి గౌతోజిగూడ పేరు ను నిలబెట్టాలని జట్టు సభ్యులకు సూచించారు. గ్రామంలోని యువత కు క్రీడా అభివృద్ధి కి ఎల్లపుడు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగరాజు, వార్డు సభ్యులు, నాయకులు ఆనంద్, తలారి నర్సింలు, సుదర్శన్,శేఖర్, వంశీ,అనిల్,రాజు, స్వామి,మహేష్,తదితరులు పాల్గొన్నారు

# గుమ్మడిదల మున్సిపల్ పై గులాబీ జండా పక్కా: హరీష్ రావు

- ముఖ్య నాయకులతో మాజీ మంత్రి హరీష్ రావు సమావేశం
- మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో గుమ్మడిదల
-మున్సిపాలిటీ లో బిఆర్ఎస్ పార్టీ లో భారీగా చేరికలు









గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:
మున్సిపాల్ ఎలక్షన్ సందర్భంగా హరీష్ రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు జరిగాయి బుధవారం గుమ్మడిదల మున్సిపాలిటీ లలో గుమ్మడిదల మున్సిపాలిటీ ఇంచార్జ్ పట్నం మాణిక్యం ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకుల కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు విచ్చేశారు అనంతరం వారు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ఘన విజయం దిశగా తీసుకెళ్లేందుకు వార్డు స్థాయిలో బలోపేతం ఇంటింటి ప్రచారం ప్రజా సమస్యలపై పోరాటం వంటి అంశాలపై చర్చించారు అనంతరం కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరారు వారికి కండువా కప్పి పార్టీలోకి ఘనంగా ఆహ్వానించారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం అభివృద్ధి రైతు ప్రయోజనాలకు బీఆర్ఎస్ పాలనలో జరిగిన సేవలను గుర్తించి పార్టీకి మద్దతుగా నిలిచామని వారు తెలిపారు అనంతరం హరీష్ రావు మాట్లాడుతు బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడే పార్టీ అని తెలంగాణ అభివృద్ధికి కేసీఆర్ నాయకత్వమే భరోసా అని పేర్కొన్నారు ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని రైతులకు వ్యవసాయ కాలం దాటిపోయినా ఇప్పటికీ రైతుబంధు సకాలంలో ఇవ్వలేదని అలాగే యువతకు ఉద్యోగాలు కల్పించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని అన్నారు బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసి మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి వార్డులో విజయం సాధించేందుకు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మండల్ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి,గుమ్మడిదల ఇంచార్జ్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మాజీ జడ్పిటిసి కుమార్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచ్ లు ఉప సర్పంచ్ లు వార్డు మెంబర్లు కౌన్సిలర్ అభ్యర్థులు బిఆర్ఎస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా భవనానికి భూమి పూజ

- మహిళా అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ పెద్ద పీఠ : సర్పంచ్ మన్నే కళ్యాణ్





మనోహరాబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :
మహిళా అభ్యున్నతికి కాంగ్రెస్ కృషి చేస్తుందని కొనాయిపల్లి సర్పంచ్ మన్నె కళ్యాణ్ ముదిరాజ్ అన్నారు. కొనాయిపల్లి గ్రామంలో ఉపాధి నిధులతో చేపడుతున్న మహిళా భవనం నిర్మాణం పనులకు బుధవారం భూమి పూజ చేశారు. నర్సారెడ్డి సహకారం తో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలకు మేలు కలుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ వైస్ ఎంపీపీ విఠల్ రెడ్డి, పాలకవర్గం సభ్యులు,గ్రామస్తులు, మహిళా సంఘం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# 15 లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ చిన్నారెడ్డి

కూకట్ పల్లి ఫిబ్రవరి 04 (వాస్తవ తెలంగాణ)
కూకట్ పల్లి జి హెచ్ ఏం సి జోనల్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు బుధవారం దాడులు నిర్వహించారు . ఏసీబీ అధికారులు మాట్లాడుతూ సూపర్ండెంట్ ఇంజనీర్ ఓ కాంట్రాక్టర్ కి చెరువుల సుందరీ కరణ శుభ్రం చేసిన పనుల బిల్స్ కోటి నలభై లక్షలు బిల్స్ పెండింగ్ లో ఉన్నంద న బిల్ల్స్ క్లియర్ చేయడానికి కాంట్రాక్టర్ వద్ద నుండి నలభై లక్షల డిమాండ్ చేశారని కాంట్రాక్టర్ అంత అమౌంట్ ఇవ్వలేను ముపై లక్షలు ఒప్పందం కుదుర్చుకుని మొత్తం ఒకేసారి ఇవ్వమని సూపరిండెంట్ ఇంజనీర్ డిమాండ్ చేయగా మొదటగా పది హేను లక్షలు అమౌంట్ ఇస్తానని ఒప్పందం కుదుర్చుకొని. పది హేను లక్షలు కంప్యూటర్ ఆపరేటర్ ద్వారా ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు . సూపరిండెంట్ చెన్నారెడ్డి కంప్యూటర్ ఆపరేటర్ ప్రవీణ్ కుమార్ ని అదుపులోకి తీసుకొని విచారణ చేస్తామని తెలిపారు.



# రోజురోజుకు పెరిగే హనుమంతుడు- పైకప్పు లేకుండా 1500 ఏళ్లుగా నిలిచిన ఆలయం!






రామభక్త హనుమాన్ ఎందరికో ఆరాధ్యదైవం. ఒక్క హనుమంతుని పూజిస్తే సీతారామలక్ష్మణులు, శివుడు, శనీశ్వరుడు అందరి అనుగ్రహం లభిస్తుందని విశ్వాసం. అందుకే ఆంజనేయస్వామి ఆలయం లేని ఊరు ఉండదు. హనుమంతుడికి దేశంలో అనేక ప్రసిద్ధి చెందిన దేవాలయాలున్నాయి. అలాంటి దేవాలయాల్లో ఒకటి తమిళనాడు రాష్ట్రంలో నామక్కల్ జిల్లాలో ఉంది. ఈ కథనంలో నామక్కల్ హనుమాన్ ఆలయ విశేషాలు తెలుసుకుందాం.

నామక్కల్ హనుమాన్ ఆలయం ఎక్కడుంది?
తమిళనాడులోని నామక్కల్ జిల్లాలోని నామక్కల్ కొండ దిగువన ఈ ఆంజనేయ స్వామి ఆలయం వెలసి ఉంది. నామక్కల్?లో నిలువెత్తు రూపంలో ఆంజనేయస్వామి భక్తులతో పూజలను అందుకుంటున్నాడు. ఇక్కడ ఆంజనేయ స్వామి విగ్రహం దాదాపు 20 అడుగుల ఎత్తులో ఉంటుంది. స్థల పురాణంపూర్వం హిరణ్యకశ్యపుని సంహారం తర్వాత నరసింహ స్వామి ఈ ప్రాంతంలో హనుమంతునికి దర్శనమిచ్చినట్లు తెలుస్తోంది. అందుకే ఇక్కడ ఆంజనేయ స్వామికి ఎదురుగా నరసింహ స్వామి విగ్రహం కూడా ఉంటుంది. నామక్కల్?లో హనుమ స్వయంభువుగా వెలసినట్లు ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది.

రోజురోకు పెరిగే హనుమ
ఈ హనుమాన్ ఆలయానికి పైకప్పు లేకపోవడం విశేషం. ఒకవేళ ఎవరైనా పైకప్పు నిర్మించదలచినా అది కూలిపోవడం, మధ్యలో ఆగిపోవడం జరిగేది. అందుచేత ఇక ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నారు. అంతేకాకుండా ఆంజనేయ స్వామికి ఎదురుగా ఉన్న లక్ష్మి నరసింహ స్వామి ఆలయానికి కూడా పైకప్పు లేకపోవడం వల్ల కూడా ఆంజనేయ స్వామి ఆలయానికి కూడా లేదని కొందరు అంటారు. ఇవన్నీ కాకుండా ఇక్కడ వెలసిన హనుమాన్ విగ్రహం రోజురోజుకు పెరుగుతున్నందున కూడా హనుమాన్ ఆలయానికి పైకప్పు వేయడం సాధ్యం కాదని ఆలయ అర్చకులు అంటారు.

ఆలయ చరిత్రనామక్కల్?లోని దేవాలయం సుమారు 1500 ఏళ్ల ఘన చరిత్ర కలిగి ఉంది. నామక్కల్ కోట దిగువ భాగంలో ఉన్న ఈ ఆలయంలో నరసింహ స్వామి ఆలయానికి సుమారు వంద మీటర్లు ఎదురుగా హనుమాన్ ఆలయం ఉంటుంది. ఈ దేవాలయంలో ప్రధాన ఆకర్షణ ఆంజనేయ స్వామి విగ్రహం. నమక్కల్ హనుమాన్‌గా ప్రసిద్ధి చెందిన ఈ ఆంజనేయుడు చేతులు జోడించి లక్ష్మీ నృసింహ స్వామి, సాలగ్రామం వైపు తిరిగి నమస్కరిస్తున్న భంగిమలో ఉంటాడు. ఆంజనేయుడి విగ్రహం నరసింహ స్వామి మూర్తికి అభిముఖంగా ఉండటం విశేషం.

ఇతర ఉపాలయాలునామక్కల్ దుర్గాన్ని 16 వ శతాబ్దంలో రామచంద్ర నాయకర్ నిర్మించారు. నామగిరి కోటగా పిలువబడే ఈ కోటకు ఇరువైపులా ఉన్న గుహలలో నరసింహ స్వామి, రంగనాథ స్వామి ఆలయాలు ఉన్నాయి. కొండరాయితో మలచిన విగ్రహాలు కావటంతో అవి నేటికి చెక్కు చెదరకుండా భక్తులకు దర్శనమిస్తున్నాయి. ఈ కొండలలో ఎనిమిది కొలనులు ఉన్నాయి. వీటిలో అన్ని కాలాల్లోనూ విరిసిన తామర పువ్వులు ఉండడం విశేషం.

పూజోత్సవాలునామక్కల్ హనుమాన్ ఆలయంలో రోజుకు నాలుగు సార్లు ఆలయ ఆచారాలు నిర్వహిస్తారు. ఉదయం 8:00 గంటలకు కలసంధి , మధ్యాహ్నం 12:00 గంటలకు ఉచికల పూజ, సాయంత్రం 6:00 గంటలకు సాయరక్ష , రాత్రి 8:45 గంటలకు అర్ధజామ పూజ. ప్రతి ఆచారానికి అలంకారం, నైవేద్యం, దీప ఆరాధన అనే మూడు దశలు ఉంటాయి. అలాగే హనుమాన్ జయంతి, శ్రీరామనవమి వంటి పర్వదినాలు ఇక్కడ ఘనంగా నిర్వహిస్తారు. అలాగే ప్రతి మాసంలో హనుమంతుని జన్మ నక్షత్రమైన పూర్వాభాద్ర నక్షత్రం రోజు ప్రత్యేక పూజలు జరుగుతాయి. ఎలా చేరుకోవాలి

తమిళనాడు తమిళనాడులోని నామక్కల్ జిల్లా నుంచి సేలం వెళ్లే మార్గంలో ఉన్న ఈ ఆలయానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కేంద్రాల నుంచి రవాణా సౌకర్యాలున్నాయి.

నామక్కల్ హనుమ దర్శన ఫలం
చెడు అలవాట్లు, వ్యసనాలతో ఇబ్బంది పడేవారు నామక్కల్ హనుమాన్ ఆలయాన్ని దర్శించవచ్చు. ఇక్కడి హనుమంతుని శక్తి ఎంతటి దుర్వ్యసనాల నుంచైనా బయట పడేస్తుందంట!మనం కూడా నామక్కల్ హనుమాన్ ఆలయాన్ని దర్శిద్దాం. హనుమంతుని అనుగ్రహంతో కార్యసిద్ధిని, శత్రుజయాన్ని పొందుదాం. జైశ్రీరామ్!ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం

# ఎమ్మెల్యే సంజయ్‌కి మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కౌంటర్



**జగిత్యాల, ఫిబ్రవరి 04:** జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌కు కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. ఎమ్మెల్యే సంజయ్ అనర్హత పిటిషన్‌పై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నట్లు జీవన్ రెడ్డి వెల్లడించారు. బుధవారం నాడు జీవన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. 'ఎమ్మెల్యే సంజయ్ అనర్హత పిటిషన్‌పై శాసనసభ స్పీకర్ ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నా. బీఆర్ఎస్ పార్టీలో ఉన్నా అని సంజయ్ చెప్పడాన్ని స్వాగతిస్తున్నా. సంజయ్ నీకు దొంగ బుద్ధి ఎందుకు?. స్పీకర్ తీర్పుతో పద్ధతిగా ఉండు. నా కాంగ్రెస్ పార్టీలో చిచ్చుపెట్టకు. నీ బీఆర్ఎస్ పార్టీలో నువ్వు కరెక్ట్‌గా ఉండు. నా పార్టీ అంతర్గత విషయాల్లో ఎందుకు వేలు పెడుతున్నావు?. అభివృద్ధి అంటే పక్కింట్లోకి కన్ను వేయడమా?. గడిచిన రెండు ఏళ్లలో సీఎం రేవంత్‌తో ఉండి నువ్వు చేసిన అభివృద్ధి ఏంటీ చెప్పు.. సంజయ్?' అని మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రశ్నించారు.మరోవైపు ఏడాదిన్నర కాలంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మధ్య విభేదాలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన సంజయ్‌కు పార్టీలో ప్రాధాన్యం ఇవ్వడంపై జీవన్ రెడ్డి గతంలోనూ ఘాటుగా విమర్శించారు. తాజాగా మున్సిపల్ ఎన్నికల వేళ టికెట్ల అంశంతో ఆ విభేదాలు మరింత ముదిరినట్టు తెలుస్తోంది. జగిత్యాల మున్సిపాలిటీలో మొత్తం 50 వార్డులు ఉండగా.. 29 టికెట్లు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వర్గానికి, 21 టికెట్లు జీవన్ రెడ్డి వర్గానికి పార్టీ అధిష్ఠానం కేటాయించినట్లు సమాచారం. ఈ అంశం జీవన్ రెడ్డి వర్గంలో మరింత అసంతృప్తిని పెంచిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల రెండో జాబితా మంత్రి పొంగులేటి కీలక ప్రకటన




**హైదరాబాద్,**తెలంగాణ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నిజం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఖాళీ స్థలం ఉండి ఇల్లు నిర్మించే పేదలకు ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తోంది. మట్టుత్తం 4 విడతల్లో లబ్ధిదారుల ఖాతాల్లో ఆ మట్టుత్తం నిధులు జమ చేస్తున్నారు. ఇప్పటికే పలు జిల్లాల్లో పేదలు ఇంటి నిర్మాణ పనులు మట్నదలు పెట్టారు. మరికొన్ని చోట్ల ఇళ్ల నిర్మాణాలు సైతం పూర్తయ్యాయి. కాగా, రాష్ట్రంలోని అర్హులైన పేదల మరో విడత ఇందిరమ్మ ఇళ్ల కోసం ఆశగా ఎదురు చూస్తున్నారు.ఈ నేపథ్యంలో రాష్ట్ర గృహనిర్మాణ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల రెండో జాబితాపై కీలక ప్రకటన చేశారు. మరోసారి అర్హులకు ఇళ్లు ఇచ్చే బాధ్యత తనదేనన్నారు. ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయన.. ఈ మేరకు ప్రకటన చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని చెప్పారు. మరో విడతలో అర్హులైన వారికి ఇళ్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. త్వరలోనే ఈ ప్రక్రియ ప్రారంభమవుతుందని చెప్పారు. పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ నాయకులకు అర్హులకు ఇళ్లు కట్టించి ఇవ్వాలనే ఆలోచన ఎంత మాత్రం రాలేదని విమర్శించారు. తమ ప్రజా ప్రభుత్వంలో మాత్రం రాజకీయాలను పక్కన పెట్టి కేవలం అర్హులకు మాత్రమే ఇళ్లు కట్టించి ఇస్తున్నామన్నారు.ఇక డ్వాక్రా మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా గత ఏడాది రూ.23 వేల కోట్ల వడ్డీలేని రుణాలు అందజేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనని రెవెన్యూ, గృహనిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. గత ప్రభుత్వం రేషన్‌కార్డులనూ కూడా ఇవ్వకుండా మోసం చేశారని మండిపడ్డారు. తాము మాత్రం కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి సన్నబియ్యంతో పేదల కడుపు నింపుతున్నామని వెల్లడించారు. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం వరి సాగు చేస్తే రైతులు ఉరి వేసుకోవాల్సి వస్తుందని తప్పుడు ప్రచారం చేస్తే... నేడు వరి పంట పండించే రైతులకు మద్దతు ధరతోపాటు రూ. 500 బోనస్ కూడా ఇస్తున్నామని అన్నారు. అన్ని వర్గాలకు ప్రభుత్వం ద్వారా మేలు చేసే కార్యక్రమాలు చేపట్టి అభివృద్ధి పాలనను అందిస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.

# మున్సిపోల్స్‌లో 'సోషల్' వార్ జిల్లా కేంద్రంలో జోరు





**మెదక్:** మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాజకీయ పోరు కొత్త మలుపు తిరిగింది. రోడ్లపై, వీధుల్లో ఫ్లెక్సీల ఏర్పాటు, పార్టీ కండువాలు కప్పుకొని గల్లీల్లో ప్రచారంతో పాటు సోషల్ మీడియాలోనూ ప్రధాన పార్టీలు తలబడుతున్నాయి. ఫేస్‌బుక్, వాట్సాప్ గ్రూపులు, ఎక్స్ వేదికగా చేసుకుని పరస్పర ఆరోపణలతో మెదక్ జిల్లాలో సోషల్ వార్ కొనసాగుతోంది. అధికార పార్టీ అభివృద్ధి పనుల ఫొటోలు, వీడియోలు విడుదల చేస్తున్నది. ప్రతిపక్ష పార్టీలు ఆయా పనులు కాగితాలకే పరిమితమయ్యాయని ఆరోపణలు చేస్తున్నాయి. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు, అసంపూర్తిగా ఉన్న పనులను ప్రస్తావిస్తూ వీడియో క్లిప్పింగ్‌లు వైరల్ చేస్తున్నాయి.మెదక్ జిల్లా కేంద్రంలో వార్డుస్థాయి యువ నాయకులతో పాటు ప్రత్యేక సోషల్ మీడియా టీమ్‌లు రంగంలోకి దిగాయి. ఒక పార్టీ చేసిన పోస్టుకు వెంటనే కౌంటర్ పోస్టులు, ట్రోల్స్ వస్తుండడంతో రాజకీయ చర్చలు వ్యక్తిగత విమర్శల దిశగా మళ్లుతున్నాయి. కొన్నిచోట్ల అభ్యర్థుల వ్యక్తిగత జీవితాలను టార్గెట్ చేస్తూ పోస్టులు పెట్టడం వివాదస్పదంగా మారుతోంది. రాజకీయ అవగాహన కంటే భావోద్వేగాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తూ, ధ్రువీకరణ లేని సమాచారాన్ని షేర్ చేయడం పెరిగిందన్న విమర్శలు ఉన్నాయి. ఎడిట్ చేసిన వీడియోలు, పాత ఫొటోలను తాజా సమాచా రమంటూ ప్రచారం చేయ దంతో యువ ఓటర్లలో గందరగోళం ఏర్పడుతోంది. వాస్తమేదైనా తమ పోస్టులు ఎంత వైరల్ అయ్యాయన్నదే ముఖ్యంగా మారింది. దీంతో వార్డడల్లో సమస్యలు పక్కకు నెట్టబడుతున్నాయని ప్రజలు అందోళన వ్యక్తం చేస్తున్నారు.మీ హయాంలో ఏం చేశారు?మున్సిపాలిటీల్లో గత పాలనలో జరిగిన పనులపై సోషల్ మీడియాలో వాదోపవాదాలు హోరెత్తిస్తున్నారు. మీ హయాంలో ఏం చేశారంటే... మీ హయాంలో ఏం చేస్తున్నారు.. అంటూ ఒకరిపై ఒకరు విరుచుకుపడుతున్నారు. దీంతో ప్రధాన సమస్యలైన తాగునీరు, డ్రైనేజీలు, రోడ్ల గురించి చర్చ జరగడం లేదని విమర్శలు వస్తున్నాయి. ఇది చాలదన్నట్లు వాట్సాప్‌లో ఫేక్ మెసేజ్‌లు, ఎడిట్ చేసిన వీడియోలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. దీనిపై ఎన్నికల అధికారులు, సైబర్ విభాగం అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ప్రజలు భావిస్తున్నారు. సోషల్ మీడియా కోడ్ అమలుపై కఠిన చర్యలు తీసుకోవలన్న డిమాండ్ కూడా పెరుగుతోంది. మొత్తానికి మున్సిపల్ ఎన్నికల వేళ బ్యాలెట్‌కు ముందే డిజిటల్ బ్యాటిల్ హీటెక్కింది.

# భూ వివాదంలో మహిళా లాయర్‌ను హత్య చేసిన సోదరుడు



**రంగారెడ్డి జిల్లా :**మొయినాబాద్ మండలం కేతిరెడ్డిపల్లిలో దారుణం చోటుచేసుకుంది. ఆస్తి గొడవల కారణంగా స్వప్న అనే యువ న్యాయవాదిని ఆమె సోదరుడే రాజు దారుణంగా హత్యచేశాడు. పొలం వద్ద సర్వే జరుగుతుండగా ఆమె అన్న స్వప్నను అత్యంత కర్కశంగా హతమార్చాడు. మృతురాలు స్వప్న చేవేళ్ల కోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తోంది. ఈ హత్యను నిరసిస్తూ చేవేళ్ల కోర్టు న్యాయవాదులు విధులు బహిష్కరించారు. మొయినాబాద్ పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించి నిందితున్ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.రెండు సార్లు చంపేందుకు ప్రయత్నించాడు : మృతురాలు స్వప్న తల్లి వెంకటమ్మ పోలీసులు నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. స్వప్న అన్న రాజు దారుణానికి ఒడిగట్టాడని కన్నీటి పర్యంతమయ్యారు. గత మూడేళ్లుగా స్వప్నను చంపాలని రాజు పథకం పన్నాడని, ఇప్పటికే రెండు సార్లు చంపేందుకు ప్రయత్నించాడని ఆరోపించారు. భూమి సర్వే చేసిన తర్వాత తిరిగి వెళ్తుండగా ముగ్గురు వ్యక్తులు తన కుమార్తెపై దాడి చేశారని తెలిపారు. కర్రలతో కత్తులతో దాడి చేసి దారుణంగా హత్య చేశారని వాపోయింది. నిందితుడు రాజుని కఠినంగా శిక్షించాలని ఆమె కోరారు.భూ వివాదంలో మహిళా లాయర్?ను హత్య చేసిన సోదరుడు (పోలీసుల అదుపులో నిందితులు : న్యాయవాది స్వప్న హత్య కేసులో రాజుతో పాటు అతని డ్రైవర్ వీరేష్?ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరికొందరి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. హత్యకు భూవివాదాలే కారణమని భావిస్తున్నామని చేవెళ్ల డీసీపీ యోగేష్ గౌతమ్ తెలిపారు. పథకం ప్రకారమే సోదరి స్వప్నను రాజు హత్య చేశాడని, హత్య కేసులో మిగతా వారి కోసం గాలిస్తున్నామని ఆయన వివరించారు.

# హైదరాబాద్ మెట్రో ఫేజ్-2పై బిగ్ అప్‌డేట్. రెండో దశలో 5 కారిడార్లు, 76.4 కిలోమీటర్లు




**హైదరాబాద్ :**మెట్రో ఫేజ్-2పై బిగ్ అప్‌డేట్ వచ్చింది. మెట్రో విస్తరణలో భాగంగా రెండో దశలో మొత్తం 76.4 కిలోమీటర్ల మేర కొత్త మార్గం నిర్మించనున్నారు. హైదరాబాద్ నగరవాసులకు మరింత సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించడంతోపాటు.. నగరంలోని మరిన్ని ప్రాంతాలకు మెట్రో రైలును విస్తరించేందుకు ఈ హైదరాబాద్ మెట్రో ఫేజ్-2ను ఏర్పాటు చేయనున్నారు. ఈ మెట్రో విస్తరణ జరిగితే.. లక్షలాది మంది నగరవాసుల ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయి. మెట్రో ఫేజ్-2కు సంబంధించి హైదరాబాద్ మెట్రో రైల్ కార్పొరేషన్ తాజాగా ఒక ప్రకటనను రిలీజ్ చేసింది. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి రూ.24,269 కోట్ల ఖర్చు అవుతుందని అంచనా వేస్తున్నారు.ఈ హైదరాబాద్ మెట్రో ఫేజ్-2లో భాగంగా కొత్తగా మరో 76.4 కిలోమీటర్ల మేర మెట్రో మార్గాలు ఏర్పాటు కానున్నాయి. ఇక ఈ మెట్రో ఫేజ్-2 నిర్మాణానికి ఇప్పటికే తెలంగాణ సర్కార్.. పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. అంతేకాకుండా ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అన్ని వివరాలతో కూడిన రిపోర్ట్‌ను కూడా ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి పంపించారు. ఇక ఈ మెట్రో ఫేజ్-2 నిర్మాణం కోసం కావాల్సిన 2787 ఎకరాల భూమిని సేకరించేందుకు ఈ ఏడాది జనవరిలోనే రాష్ట్ర మంత్రివర్గం భారీగా నిధులు కూడా మంజూరు చేసింది.నాగోల్-శంషాబాద్ కారిడార్‌మరోవైపు.. ఈ రెండో దశలో 5 కొత్త కారిడార్లను ఏర్పాటు చేయనున్నారు. నాగోల్ నుంచి శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు వరకు 36.6 కిలోమీటర్ల మేర కొత్తగా మెట్రో రైలు పరుగులు తీయనుంది. ఈ మార్గంలో 24 స్టేషన్లను ఏర్పాటు చేయనున్నారు. దీంతో ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లే ప్రయాణికులు.. రోడ్లపై ఉండే ట్రాఫిక్ భయం లేకుండా మెట్రోలోనే ఎయిర్‌పోర్టుకు చేరుకునే అవకాశం ఉంటుంది. ఈ నాగోల్-శంషాబాద్ ఎయిర్‌పోర్టు మార్గంలో ఎక్కువ భాగం ఎలివేటెడ్ మార్గాన్నే నిర్మించనుండగా.. కొంత భాగం భూగర్భంలో 1.6 కిలోమీటర్ల మేర నిర్మించనున్నారు. రాయదుర్గం-కోకాపేట్ నియోపోలిస్ కారిడార్‌మరోవైపు.. రాయదుర్గం నుంచి కోకాపేట్ నియోపోలిస్ వరకు మరో కారిడార్‌ను ఏర్పాటు చేయనున్నారు. 11.6 కిలోమీటర్ల ఈ మార్గంలో మొత్తం 8 స్టేషన్లను ఏర్పాటు చేయనున్నారు. ఈ రాయదుర్గం- కోకాపేట్ నియోపోలిస్ కారిడార్ నిర్మాణం పూర్తి అయితే.. ఐటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ప్రాంతాలకు రాకపోకలు సాగించే వారికి భారీ ఉపశమనం కలగనుంది. ఈ ప్రాంతాల్లో ఆఫీసులు ఉన్నవారికి.. మెట్రో అందుబాటులోకి వస్తే ప్రయాణ సమయం భారీగా తగ్గనుంది. ఎంజీబీఎస్-చాంద్రాయణగుట్ట కారిడార్‌ఇక మరో కారిడార్‌లో భాగంగా ఎంజీబీఎస్ నుంచి చంద్రాయణగుట్ట వరకు మెట్రో విస్తరణ చేయనున్నారు. 7.5 కిలోమీటర్ల మేర నిర్మించనున్న ఈ మార్గంలో 6 మెట్రో స్టేషన్లు ఉండనున్నాయి. ఈ మార్గం పూర్తి అయితే పాతబస్తీలో ఉన్న ప్రాంతాలకు కూడా మెరుగైన మెట్రో కనెక్టివిటీ అందుబాటులోకి వస్తుంది. మియాపూర్-పటాన్‌చెరు కారిడార్‌వీటితోపాటు.. మియాపూర్ నుంచి పటాన్‌చెరు వరకు మరో కారిడార్‌ను విస్తరించనున్నారు. 13.4 కిలోమీటర్ల మేర ఉండే ఈ కారిడార్‌లో 10 మెట్రో స్టేషన్లను నిర్మించనున్నారు. ముంబై హైవేపై ఇప్పటికే ఉన్న నాగోల్-మియాపూర్ రెడ్ లైన్ మార్గాన్ని మరింత దూరం విస్తరించనున్నారు.ఎల్‌బీ నగర్-హయత్‌నగర్ కారిడార్‌ఎల్‌బీ నగర్ నుంచి హయత్‌నగర్ వరకు రెండో దశ మెట్రో విస్తరణలో భాగంగా మరో కారిడార్ అందుబాటులోకి రానున్నాయి.

# కోఠి కాల్పుల కేసు యూపీకి హైదరాబాద్ పోలీసులు



**హైదరాబాద్, ఫిబ్రవరి 4:** హైదరాబాద్‌లోని కోఠి ఎస్‌బీఐ ఏటీఎం సెంటర్ వద్ద జరిగిన కాల్పులు, దోపిడీ కేసులో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసులో పోలీసులు కీలక ఆధారాలను సేకరిస్తున్నారు. గత నెల 31న ఉదయం నగదు జమ చేసేందుకు వచ్చిన రిన్షద్ అనే వ్యక్తిపై దుండగులు తుపాకీతో కాల్పులు జరిపి ఆరు లక్షల నగదును దోచుకుని పారిపోయారు. పోలీసులకు దొరక్కుండా ఉండేందుకు నిందితులు ఆటోల్లో చక్కర్లు కొట్టి, చివరకు చాంద్రాయణగుట్ట, బార్కస్ ప్రాంతాల్లో తలదాచుకున్నట్లు సమాచారం అందింది. అయితే మరుసటి రోజే వారిద్దరూ ఉత్తరప్రదేశ్‌కు పరారైనట్లు తెలుస్తోంది.ఇద్దరు నిందితుల్లో ఒకరికి హైదరాబాద్‌లో ఇంతకుముందు నేర చరిత్ర ఉన్నట్లు పోలీసులు నిర్ధారించారు. కొద్ది రోజుల క్రితమే యూపీ నుంచి హైదరాబాద్‌కు వచ్చిన ఈ నిందితులు.. బార్కస్ ప్రాంతంలో మకాం వేసినట్లు తెలుస్తోంది. నగరంలో ఉన్న స్థానికులు కొందరు ఈ దుండగులకు ఆశ్రయం ఇచ్చి సహకరించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. సహకారం అందించిన వ్యక్తుల కోసం ఆరా తీస్తున్నారు. ఈ క్రమంలో పాతబస్తీ ప్రాంతంలో ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు.అతడు నిందితులకు షెల్టర్ ఇచ్చినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఆరు లక్షల నగదుతో బ్యాగ్‌ను తీసుకుని హైదరాబాద్ నుంచి యూపీ వెళ్లిన నిందితులను పట్టుకోవడానికి.. హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు యూపీలో కూడా గాలింపు చేపట్టారు. నాలుగు రోజులుగా నిరంతరం గాలిస్తున్న టాస్క్‌ఫోర్స్ బృందం, నిందితుడు పాత నేరస్థుడు కావడంతో యూపీ పోలీసుల సహకారంతో ఆపరేషన్‌ను ముమ్మరం చేశారు. నిందితులను త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు.

# గద్వాలలో రాజకీయ వ్యభిచారం సొంత పార్టీ కాంగ్రెస్‌పై జడ్పీ మాజీ చైర్మన్ తీవ్ర విమర్శలు



**జోగులాంబ గద్వాల :** గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీలో గ్రూప్ విభేదాలు రోడ్డున పడుతున్నాయి. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ముఖ్య నాయకుల తీరుపై జిల్లా స్థాయిలో తీవ్ర అందోళన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సరితా తిరుపతయ్య పార్టీకి చెందిన నాయకులపై విరుచుకుపడ్డారు.రాష్ట్రం మొత్తం ఒకేలా ఉంటే గద్వాలలో మాత్రం రాజకీయ వ్యభిచారం నడుస్తుందని విమర్శించారు. కాంగ్రెస్‌కు చెందిన జాతీయ, రాష్ట్ర నాయకులను అవమాన పరిచిన గద్వాల ప్రాంత నాయకులకు ప్రాదాన్యం ఇవ్వడంపై ఆమె మండిపడ్డారు. మున్సిపల్ ఎన్నికల్లో తనపై ఆశలు పెట్టుకొన్న అభ్యర్థులను గెలిపించుకుంటానని స్పష్టం చేశారు.బహుజన బిడ్డను అణగదొక్కడానికి కుయుక్తులు పన్నిన శక్తులపై రాష్ట్ర నాయకత్వానికి ఫిర్యాదు చేస్తానని వెల్లడించారు. పూటకో మాట మార్చే ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఏ పార్టీలో ఉన్నారో ఎవరికి ఇంకా తెలియదని, అటువంటి వ్యక్తికి మున్సిపల్ ఎన్నికల్లో బీ ఫాంలు అందజేయడం శోచనీయమని అన్నారు. పార్టీని కష్టకాలంలో ఎవరు కాపాడింద్రో రాష్ట్ర నాయకులకు తెలుసు అని పేర్కొన్నారు. తనకు కాంగ్రెస్ పార్టీపై నమ్మకం ఉందని పార్టీని వీడే ప్రసక్తే లేదన్నారు. కొందరి బీ-ఫాంలు ఇచ్చి క్యాన్సల్ చేసి ఎమ్మెల్యేకు ఇవ్వడం పట్ల ఆమె తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

# నేను బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేనే అంటున్న సంజయ్ అవునా నిజమా అంటున్న జనం!




**హైదరాబాద్ :** జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ తీరుపై జనం ముక్కున వేలేసుకుంటున్నరు. 'నేను బీఆర్ఎస్ పార్టీ గుర్తు మీద గెలిచిన.. ఇప్పుడు కూడా నేను బీఆర్ఎస్ ఎమ్మెల్యేనే' అని డాక్టర్ సంజయ్ అంటున్నరు. ఎమ్మెల్యే సంజయ్‌పై అనర్హత పిటిషన్‌ను స్పీకర్ గడ్డం ప్రసాద్ కొట్టివేశారు. ఈ నేపథ్యంలో ఆయన బుధవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. జగిత్యాల అబివృద్ధి కోసం రేవంత్ రెడ్డిని కలిసి శాలువ కప్పుకున్నాడట. అంతే తప్ప పార్టీ మారలేంటున్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు నేను ఎక్కడా చెప్పలేదట, సీఎం రేవంత్ రెడ్డి కూడా ఎక్కడా చెప్పలేదట. మీడియాతో మాట్లాడుతున్న సందర్భంలో కూడా సంజయ్‌కి ఇరువైపుల కూర్చున్న నేతలు మాత్రం కాంగ్రెస్ పార్టీ కండువాలు మెడలో వేసుకుని కూర్చున్నారు. ఇది చూస్తున్న జనం నవ్వుకుంటున్నారు.మీడియానే తనపై తప్పుడు ప్రచారం చేసిందరి ఎమ్మెల్యే చెప్తున్నడు. బీఆర్ఎస్ పార్టీకి నెలకు రూ.5 వేలు కడుతున్నడట. బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నట్లు అఫిడవిట్ కూడా ఇచ్చానని చెప్తున్నడు. ఈయన మాటలు చూస్తున్న జగిత్యాల నియోజక వర్గ ప్రజలతోపాటు తెలంగాణ ప్రజానీకం పక్కున నవ్వుతున్నారు

# కాకతీయ కాలం నాటి చిత్రాలను పరిరక్షించాలి



**ధర్మసాగర్ :** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని ముప్పారం గ్రామంలో ఉన్న పురాతనమైన ముప్పిరినాథ స్వామి ఆలయంలో ఉన్న కాకతీయుల కాలం నాటి ప్రాచీన చిత్రాలను ప్రభుత్వం పరిరక్షించాలని ప్లిచ్ ఇండియా ఫౌండేషన్ సీఈవో ఈమని శివనాగిరెడ్డి కోరారు. టార్చ్ సంస్థ కార్యదర్శి అరవింద్ ఆర్యతో కలిసి ఆయన బుధవారం ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముప్పిరినాథ స్వామి ఆలయం క్రీ.శ. 1116--1157 మధ్యకాలంలో కాకతీయ రాజు ప్రోలరాజు-2 భార్య ముప్పమాంబ నిర్మించారని తెలిపారు.కాకతీయుల కాలం నాటి శిల్పకళకు అద్భుతమైన నిదర్శనంగా ఆలయ గోడలపై పంచతంత్ర కథలు, రామాయణ ఘట్టాలు తదితర దృశ్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. దురదృష్టవశాత్తు పరిరక్షణ చర్యల లోపం కారణంగా చిత్రాలు కనుమరుగయ్యే పరిస్థితి వచ్చిందని ఆవేన వ్యక్తం చేశారు.టార్చ్ కార్యదర్శి అరవింద్ ఆర్య మాట్లాడుతూ ఎనిమిది శతాబ్దాల చరిత్ర కలిగిన ఆలయం ఇప్పటికీ రాష్ట్ర పురావస్తు శాఖ పరిరక్షణలోకి రాకపోవడం శోచనీయమన్నారు. రాష్ట్ర పురావస్తు శాఖ స్పందించి ఆలయాన్ని, అరుదైన కాకతీయుల కాలం నాటి చిత్రాలను కాలగర్భంలో కలిసిపోకుండా కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పునర్ వ్యవస్థాపక చైర్మన్ శివసాని ప్రవీణ్ రవీంద్ర, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఐసీసీకి పోటీగా మరో క్రికెట్ బోర్డ్ ఏర్పాటు ఆ రెండు దేశాల మద్దతుతో పాక్ దూకుడు



టీ20 ప్రపంచకప్ నుంచి బంగ్లాదేశ్ వైదొలిగిన తర్వాత నుంచి పాకిస్తాన్ పిచ్చి పట్టినట్లు ప్రవర్తిస్తోంది. పూటకో మాటతో అటు ఐసీసీతోపాటు ఇటు బీసీసీకి కొత్త తలనొప్పులు తెస్తోంది. తాజాగా టీ20 ప్రపంచకప్ లో భారత జట్టుతో మ్యాచ్ ఆడమంటూ విమర్శలు పాలైన పీసీబీ.. మరో కొత్త వివాదానికి తెర లేపింది. ఇప్పటి వరకు ఐసీసీ ప్రపంచ క్రికెట్ ను శాసిస్తోన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు పాకిస్తాన్ మరో కొత్త క్రికెట్ బోర్డ్ ఏర్పాటు కోసం ప్రయత్నాలు చేస్తుందని తెలుస్తోంది. అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ)కి సమానంగా మరో ప్రపంచ స్థాయి క్రికెట్ సంస్థను ఏర్పాటు చేయనున్నట్లు లీకులు చేసింది. దీంతో క్రికెట్ ప్రపంచం ముందు మరోసారి నవ్వులపాలైంది పీసీబీ. ఐసీసీ నిర్ణయాలు పీసీబీకి వ్యతిరేకంగా ఉన్నాయనే కారణంతో ఈ కొత్త బోర్డ్ ఏర్పాటు చేయాలని చూస్తోందంట. ఈ బోర్డ్ ఏర్పాటు కోసం సైలెంట్ గా పని మొదలుపెట్టి ఏకంగా 8 దేశాల క్రికెట్ బోర్డులను సంప్రదించిందంట. ఐసీసీ ఆగడాలను అడ్డుకోవాలని పిలుపునిచ్చినట్లు వార్తలు వచ్చాయి. అయితే, ఈ ప్రతిపాదనతో యూఏఈ, ఓమన్, సౌదీ అరేబియా, అమెరికా, వెస్టిండీస్, జింబాబ్వే వంటి దేశాలు ఏకీభవించకపోవడంతో పీసీబీ నవ్వుల పాలైంది.పాక్ కుట్రలకు చైనా, బంగ్లాదేశ్ మాత్రం జెండా ఊపాయని, పై ఆరు దేశాలు వ్యతిరేకించడంతో పీసీబీ ప్రయత్నాలు విఫలమయ్యాయి. కేవలం బంగ్లాదేశ్ కోసం టీ20 ప్రపంచకప్ 2026లో ఆడమంటూ చెప్పిన పీసీబీ, ఆ తర్వాత పరిస్థితులు అర్థం చేసుకుని, కేవలం భారత జట్టుతో మాత్రం ఆడమంటూ చెప్పుకొచ్చింది. ఈక్రమంలో ప్రపంచ క్రికెట్ పై భారత్ ఆధిపత్యాన్ని తగ్గించాలనే కుట్రతో ఈ కొత్త ప్రతిపాదన చేసింది. కానీ, ఆరు దేశాలు వ్యతిరేకించడంతో ఆదిలోనే అవమానాన్ని ఎదుర్కొంది. ఇప్పటికే దేశంలో ఆర్థిక సంక్షోభంతో ఇబ్బందుల ఎదుర్కొంటున్న పాక్.. ఇలాంటి చెత్త ఐడియాలను నూరిపోస్తోంది.ఈ విషయం బయటకు పొక్కడంతో అటు నెటిజన్లు, ఇటు మాజీలు విమర్శలు గుప్పిస్తున్నారు. నిధులతోపాటు మౌలిక సదుపాయాలు అలాగే సభ్య దేశాల మద్దతు లేకుండా ఐసీసీ వంటి దిగ్గజ సంస్థకు పోటీగా ప్రయత్నాలు చేయడం పీసీబీ అవివేకానికి నిదర్శనమంటూ సోషల్ మీడియాలో కామెంట్లు వినిపిస్తున్నాయి.సొంత జట్టు ప్రదర్శనపై ఫోకస్ చేయకుండా, ఇలాంటి చెత్త ప్రయోగాలకు శ్రీకారం చుట్టడం వల్ల పాక్ క్రికెట్ భవిష్యత్తు ప్రశ్నార్థంగా మారుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. చైనా, బంగ్లాదేశ్ మద్దతుతో ప్రపంచాన్ని ఏలేద్దామనే కన్నింగ్ ఐడియాతో ముందుకు రావడం హాస్యస్పదమంటూ కామెంట్స్ చేస్తున్నారు

# వినాశకాలే విపరీత బుద్ధి



ప్రపంచకప్‌లో భారత్‌తో మ్యాచ్ ఆడబోమని పాకిస్థాన్ తీసుకున్న మొండి నిర్ణయంపై భారత క్రికెట్ దిగ్గజం, 1983 వరల్డ్ కప్ హీరో కపిల్ దేవ్ నిప్పులు చెరిగారు. ఫిబ్రవరి 15న కొలంబో వేదికగా జరగాల్సిన ఈ హై-వోల్టేజ్ మ్యాచ్‌ను బహిష్కరించడం వల్ల నష్టపోయేది భారత్ కాదు, పాకిస్థానేనని ఆయన హెచ్చరించారు. ఈ నిర్ణయం పాక్ క్రికెటర్ల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.టీ20 వరల్డ్ కప్‌లో భారత్ -- పాక్ మ్యాచ్‌పై జరుగుతున్న రచ్చపై కపిల్ దేవ్ ఘాటుగా స్పందించారు. “మీరు కేవలం ఒక మ్యాచ్‌ను బహిష్కరించడం లేదు, పాకిస్థాన్ క్రికెటర్ల మొత్తం ఒక తరాన్ని నాశనం చేస్తున్నారు” అని ఆయన హెచ్చరించారు. పాకిస్థాన్‌లో అద్భుతమైన టాలెంట్ ఉందని, కానీ బోర్డు తీసుకునే ఇలాంటి రాజకీయ నిర్ణయాల వల్ల యువ ఆటగాళ్ల కెరీర్లు బుడగలా పేలిపోతాయని కపిల్ అన్నారు. రాజకీయాలు, ఈగోల కోసం క్రీడలను బలి చేయడం ఏమాత్రం తగదని సూచించారు.పాకిస్థాన్ క్రికెట్ బోర్డు వైఖరిని తప్పుబడుతూ కపిల్ దేవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. “ఒక వ్యక్తి అహంకారం దేశం కంటే లేదా ఆట కంటే పెద్దది కాకూడదు. ఆటగాళ్లకు ఆడటం ఇష్టం లేకపోతే వారు నేరుగా చెప్పాలి, అంతే కానీ బోర్డు ఒత్తిడితో ఆడబోమని చెప్పడం దేశ ప్రతిష్టను దిగజార్చడమే” అని పేర్కొన్నారు. పాక్ ఆటగాళ్లు తమ గళాన్ని వినిపించాలని, బోర్డు నిర్ణయాలకు బలి కావొద్దని ఆయన కోరారు.ఒకవేళ పాకిస్థాన్ భారత్‌తో మ్యాచ్ ఆడకపోతే, ఐసీసీ కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని కపిల్ హెచ్చరించారు. “దీర్ఘకాలంలో పాకిస్థాన్‌ను ఎవరూ మిస్ అవ్వరు. అభిమానులు వేరే మ్యాచ్‌లను చూస్తారు, ప్రపంచం ముందుకు సాగిపోతుంది. కానీ పాకిస్థాన్ మాత్రం అంతర్జాతీయ క్రికెట్‌లో ఏకాకిగా మిగిలిపోతుంది” అని ఆయన విశ్లేషించారు. ఐసీసీ నిబంధనల ప్రకారం ప్రభుత్వ జోక్యం ఉంటే సభ్యత్వం రద్దు చేసే అవకాశం కూడా ఉంటుందని గుర్తు చేశారు.బంగ్లాదేశ్ జట్టు తమ మ్యాచ్‌లను భారత్ నుంచి శ్రీలంకకు మార్చాలని కోరినప్పుడు ఐసీసీ తిరస్కరించింది. దీనికి నిరసనగా పాక్ ప్రభుత్వం తమ జట్టు భారత్‌తో ఆడదని ప్రకటించింది. అయితే, ఇప్పటికే భారత్-పాక్ మ్యాచ్ శ్రీలంకలోనే జరుగుతున్నప్పుడు, పాక్ బహిష్కరించడం వెనుక ఎలాంటి ం లేదని కపిల్ దేవ్ అభిప్రాయపడ్డారు. ఇది కేవలం పాక్ యువ క్రికెటర్ల కలలను సమాధి చేయడమేనని ఆయన కుండబద్దలు కొట్టారు.

# ఇషాన్ కిషన్ సెంచరీ కొట్టినా నచ్చలేదా?



ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 సమరానికి కౌంట్‌డౌన్ మొదలైంది. మరో నాలుగు రోజుల్లో (ఫిబ్రవరి 7 నుంచి) ప్రారంభం కానున్న ఈ మెగా టోర్నీ కోసం క్రికెట్ ఫ్యాన్స్ ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం జట్లన్నీ వార్మప్ మ్యాచ్‌లతో తమ సత్తా చాటుకుంటున్నాయి. కాగా ఈ టోర్నీ తొలి మ్యాచ్ ఫిబ్రవరి 7న కొలంబో వేదికగా పాకిస్థాన్ నెదర్లాండ్స్ జట్ల మధ్య జరగనుంది. అదే రోజు సాయంత్రం 7 గంటలకు ముంబైలోని వాంఖడే స్టేడియంలో భారత్ తన తొలి పోరులో యూఎస్ఏ జట్టుతో తలపడనుంది.ఈ నేపథ్యంలో టీమిండియా తుది జట్టు ఎలా ఉండబోతోందనే చర్చ జోరందుకుంది. తాజాగా భారత లెగ్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ తన అంచనా ప్రకారం ఉండాల్సిన ప్లేయింగ్ 11ను ప్రకటించాడు. అయితే చాహల్ ఎంపిక చేసిన జట్టులో కొన్ని అనూహ్య మార్పులు ఉండటం అభిమానులను ఆశ్చర్యానికి గురి చేస్తోంది.చాహల్ ప్రకటించిన జట్టులో అందరినీ ఆశ్చర్యపరిచిన విషయం ఏమిటంటే, సూపర్ ఫామ్‌లో ఉన్న ఇషాన్ కిషన్‌ను పక్కన పెట్టడం. న్యూజిలాండ్‌తో జరిగిన గత సిరీస్‌లో ఒక సెంచరీ, ఒక హాఫ్ సెంచరీతో 200 పైగా స్ట్రైక్ రేట్‌తో చెలరేగిన కిషన్‌కు చాహల్ చోటు ఇవ్వలేదు. బదులుగా, కివీస్ సిరీస్‌లో విఫలమైన సంజూ శాంసన్? మంమమంను అభిషేక్ శర్మతో కలిసి ఓపెనర్‌గా పంపాలని సూచించాడు. సంజూ అనుభవంపై నమ్మకంతోనే చాహల్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు కనిపిస్తోంది.గాయం నుంచి కోలుకున్న యువ సంచలనం తిలక్ వర్మను మూడో స్థానంలో చాహల్ ఎంపిక చేశాడు. నాలుగో స్థానంలో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ బ్యాటింగ్ బాధ్యతలు మోయనుండగా, ఐదో స్థానంలో స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాకు చోటు దక్కింది. ఆ తర్వాత ఫినిషర్లుగా శివమ్ దూబే, రింకూ సింగ్ మరియు ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్‌ను చాహల్ తన జట్టులో చేర్చుకున్నాడు.బౌలింగ్ విభాగంలో చాహల్ నిర్ణయాలు ఆసక్తికరంగా ఉన్నాయి. ప్రధాన స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ అందుబాటులో ఉన్నప్పటికీ, చాహల్ మాత్రం మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి వైపు మొగ్గు చూపాడు. ఇక ఫాస్ట్ బౌలింగ్ బాధ్యతలను జస్ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్ భుజాన వేసుకోనున్నారు. అయితే ఇటీవలి మెరిపిస్తున్న హర్షిత్ రాణాకు చాహల్ జట్టులో చోటు కల్పించలేదు.

# భారత్ అమెరికా ట్రేడ్ డీల్.. వారికి లాభాల పంట! ఒక్క రోజులో ఎన్ని లక్షల కోట్లు అంటే



భారత్, అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం తర్వాత మంగళవారం స్టాక్ మార్కెట్ 2.5 శాతం పెరుగుదలను చూసింది. ఈ ఒప్పందం ప్రకారం అమెరికా భారతీయ వస్తువులపై సుంకాన్ని ప్రస్తుత 25 శాతం నుండి 18 శాతానికి తగ్గించింది. రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు చేస్తున్నారని విధించిన 25 శాతం సుంకాలను కూడా తొలగిస్తామని అమెరికా హామీ ఇచ్చింది. దీంతో భారత్‌పై విధించిన 50 శాతం సుంకాలు 18 శాతానికి తగ్గుతాయి. ఈ ప్రకటన తర్వాత స్టాక్ మార్కెట్ మంగళవారం భారీ పెరుగుదలను చూసింది. ట్రేడింగ్ సెషన్‌లో సెన్సెక్స్ 4,205.27 పాయింట్లు లేదా 5.14 శాతం పెరిగి 85,871.73 గరిష్ట స్థాయికి చేరుకుంది. తరువాత ఇది 2,072.67 పాయింట్లు లేదా 2.54 శాతం పెరిగి 83,739.13 వద్ద ముగిసింది. నిఫ్టీ 639.15 పాయింట్లు లేదా 2.55 శాతం పెరిగి 25,727.55 వద్ద ముగిసింది. రోజులో ఇది 1,252.8 పాయింట్లు లేదా 4.99 శాతం పెరిగి 26,341.20 ఇంట్రాడే గరిష్ట స్థాయికి చేరుకుంది. రిలయన్స్, ప్రధాన ఆర్థిక సంస్థల నేతృత్వంలోని దేశీయ స్టాక్‌లు పెరిగాయి, తొమ్మిది నెలల్లో అత్యుత్తమ లాభాలను నమోదు చేశాయి. భారతదేశం-యుఎస్ వాణిజ్య ఒప్పందం తర్వాత ఎగుమతి ఆధారిత స్టాక్‌లు విస్తృత ర్యాలీని చూశాయి, ఇది గణనీయమైన మార్కెట్ ఒత్తిడిని తగ్గించింది. నిఫ్టీ 50లో అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్, జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ 11 శాతం వరకు లాభపడ్డాయి, ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్, ఐటీసీ 1 శాతం వరకు క్షీణించాయి. మార్కెట్ సెంటిమెంట్ సానుకూలంగానే ఉంది, దాదాపు 2,911 స్టాక్‌లు పుంజుకున్నాయి, 435 క్షీణించాయి, 123 మారలేదు. 16 ప్రధాన రంగాల సూచీలు కూడా గ్రీన్‌లో ట్రేడవుతున్నాయి. విస్తృత మార్కెట్ కూడా బలమైన కొనుగోళ్లను చూసింది, నిఫ్టీ స్మాల్-క్యాప్ 100 మరియు మిడ్-క్యాప్ 100 సూచీలు 3.5 శాతం వరకు పెరిగాయి.

# పీఎఫ్ అకౌంట్ ఉన్నవారికి కేంద్రం శుభవార్త మరో బిగ్ అప్డేట్ వచ్చేసింది



ఈపీఎఫ్‌వో ఖాతాదారులకు కేంద్రం తీపికబురు అందించింది. ఈపీఎఫ్‌వో 3.0పై రాజ్యసభలో కీలక ప్రకటన చేసింది. వివరాలు అప్డేట్, బదిలీల ప్రక్రియను సులభతరం చేసినట్లు తెలిపింది. ఇక పెన్షన్ డబ్బులు ఈజీగా పొందేలా పలు మార్పులు చేసింది. ఈ మేరకు కేంద్రం వివరాలు బయటపెట్టింది.ఈపీఎఫ్‌వో ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ అందించింది. ఇక నుంచి పీఎఫ్ ఖాతాలోని డబ్బులను సులువుగా ఉపసంహరించుకునే సౌకర్యాన్ని కల్పించనున్నట్లు రాజ్యసభలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం అమలు చేస్తున్న ఈపీఎఫ్‌వో 3.0 అప్డేట్‌లో పీఎఫ్ నిధుల విత్ డ్రా గతంలో కంటే సులభం, వేగంగా మారుతుందని స్పష్టం చేసింది. అలాగే ఆన్లైన్ క్లెయిమ్‌లపై కేంద్రం కీలక ప్రకటన చేసింది.ఈపీఎఫ్‌వో ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ అందించింది. ఇక నుంచి పీఎఫ్ ఖాతాలోని డబ్బులను సులువుగా ఉపసంహరించుకునే సౌకర్యాన్ని కల్పించనున్నట్లు రాజ్యసభలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం అమలు చేస్తున్న ఈపీఎఫ్‌వో 3.0 అప్డేట్‌లో పీఎఫ్ నిధుల విత్ డ్రా గతంలో కంటే సులభం, వేగంగా మారుతుందని స్పష్టం చేసింది. అలాగే ఆన్లైన్ క్లెయిమ్‌లపై కేంద్రం కీలక ప్రకటన చేసింది.గతంలో ఈపీఎఫ్ క్లెయిమ్‌కు దరఖాస్తు చేసుకున్న తర్వాత నగదు అకౌంట్లో జమ కావడానికి 8 రోజుల వరకు టైమ్ పట్టేదని రాజ్యసభకు కేంద్రం వివరించింది. సమాచారం సరిగ్గా ఉండి కేవైసీ పూర్తైతే వారం రోజుల్లో జమ అయ్యేవని తెలిపింది. అయితే 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఈపీఎఫ్ క్లెయిమ్స్‌లో పెరిగినట్లు గణంకాలు విడుదల చేసింది. గత నెల జనవరి 23వ తేదీ వరకు 85.33 మిలియన్లకుపైగా క్లెయిమ్స్ ప్రాసెస్ అయ్యాయని పేర్కొందిగతంలో ఈపీఎఫ్ క్లెయిమ్‌కు దరఖాస్తు చేసుకున్న తర్వాత నగదు అకౌంట్లో జమ కావడానికి 8 రోజుల వరకు టైమ్ పట్టేదని రాజ్యసభకు కేంద్రం వివరించింది. సమాచారం సరిగ్గా ఉండి కేవైసీ పూర్తైతే వారం రోజుల్లో జమ అయ్యేవని తెలిపింది. అయితే 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఈపీఎఫ్ క్లెయిమ్స్‌లో పెరిగినట్లు గణంకాలు విడుదల చేసింది. గత నెల జనవరి 23వ తేదీ వరకు 85.33 మిలియన్లకుపైగా క్లెయిమ్స్ ప్రాసెస్ అయ్యాయని పేర్కొందిగత సంవత్సరంతో పోలిస్తే క్లెయిమ్స్ ఎక్కువగా జరిగాయని, ప్రాసెస్ వేగవంతంగా, సమర్థవంతంగా జరుగుతుందని చెప్పడానికి ఇదే పెద్ద నిదర్శమని రాజ్యసభలో కేంద్రం వివరించి ది.ఈపీఎఫ్‌వో 3.0 వల్ల యాజమాన్యం ఆమోదం లేకపోయినా ఆన్‌లైన్‌లో పీఎఫ్ నగదు బదిలీ క్లెయిమ్ చేసుకోవచ్చు. తరచుగా ఉద్యోగాలు మారేవారికి లేదా మాజీ యజమానిని సంప్రదించలేనివారికి దీని వల్ల ప్రయోజనం చేకూరుతోంది.గత సంవత్సరంతో పోలిస్తే క్లెయిమ్స్ ఎక్కువగా జరిగాయని, ప్రాసెస్ వేగవంతంగా, సమర్థవంతంగా జరుగుతుందని చెప్పడానికి ఇదే పెద్ద నిదర్శమని రాజ్యసభలో కేంద్రం వివరించింది.ఈపీఎఫ్‌వో 3.0 వల్ల యాజమాన్యం ఆమోదం లేకపోయినా ఆన్‌లైన్‌లో పీఎఫ్ నగదు బదిలీ క్లెయిమ్ చేసుకోవచ్చు. తరచుగా ఉద్యోగాలు మారేవారికి లేదా మాజీ యజమానిఇక ఈపీఎఫ్ 3.0లో ప్రొఫైల్ కరెక్షన్ ప్రక్రియను ఉద్యోగులు సులభంగా చేసుకోవచ్చు. జనవరి 2025 నుంచి ఇది అమల్లోకి వచ్చింది. ఉద్యోగులు పేరు, డేట్ ఆఫ్ బర్త్, ఇతర ముఖ్యమైన సమాచారాన్ని స్వయంగా మార్చుకోవచ్చు. గతంలో ఇందుకోసం కార్యాలయాలకు వెళ్లాల్సి వచ్చింది. ఇప్పుడు ఆన్‌లైన్‌లోనే సులువుగా అప్డేట్ చేసుకోవచ్చు. ఇక ఈపీఎఫ్ 3.0లో ప్రొఫైల్ కరెక్షన్ ప్రక్రియను ఉద్యోగులు సులభంగా చేసుకోవచ్చు. జనవరి 2025 నుంచి ఇది అమల్లోకి వచ్చింది. ఉద్యోగులు పేరు, డేట్ ఆఫ్ బర్త్, ఇతర ముఖ్యమైన సమాచారాన్ని స్వయంగా మార్చుకోవచ్చు. గతంలో ఇందుకోసం కార్యాలయాలకు వెళ్లాల్సి వచ్చింది. ఇప్పుడు ఆన్‌లైన్‌లోనే సులువుగా అప్డేట్ చేసుకోవచ్చు.ఇక ఈఫీఎఫ్‌వో 3.0లో భాగంగా పెన్షన్ వ్యవస్థలో కూడా మార్పులు చోటుచేసుకున్నాయి. పెన్షనర్లు ఇకపై ఓ నిర్దిష్ట బ్యాంకు లేదా శాఖపై ఆధారపడాల్సిన అవసరం లేదు. దేశంలోనే ఏదైనా షెడ్యూల్డ్ బ్యాంకు నుంచి పెన్షన్ పొందవచ్చు. వృద్ధ పెన్షనర్లకు ఇది ప్రయోజనం చేకూర్చనుంది. ఇక ఈపీఎఫ్‌వో 3.0లో మెంబర్ పాస్‌బుక్ లైట్ ఫీచర్ జొడించారు. దీని వల్ల పీఎఫ్ పాస్‌బుక్ ఈజీగా యాక్సెస్ చేసుకోవచ్చు.ఇక ఈఫీఎఫ్‌వో 3.0లో భాగంగా పెన్షన్ వ్యవస్థలో కూడా మార్పులు చోటుచేసుకున్నాయి. ఓ నిర్దిష్ట బ్యాంకు లేదా శాఖపై ఆధారపడాల్సిన అవసరం లేదు. దేశంలోనే ఏదైనా షెడ్యూల్డ్ బ్యాంకు నుంచి పెన్షన్ పొందవచ్చు. వృద్ధ పెన్షనర్లకు ఇది ప్రయోజనం చేకూర్చనుంది. ఇక ఈపీఎఫ్‌వో 3.0లో మెంబర్ పాస్‌బుక్ లైట్ ఫీచర్ జొడించారు. దీని వల్ల పీఎఫ్ పాస్‌బుక్ ఈజీగా యాక్సెస్ చేసుకోవచ్చు.

# మీకు గ్రాట్యూటీ ఎంత వస్తుందో మీరే లెక్కించండి!



మీరు ఒక సంస్థలో పనిచేస్తూ ్రాఖీ ఖాతా కలిగి ఉంటే, మీరు జ్రూఖీ నుండి అనేక ప్రయోజనాలను పొందవచ్చు. మీరు పని చేస్తున్నంత కాలం ్రాఖీ ఖాతాలో సాలరీ నుంచి కొంత మొత్తం జమ అవుతూ ఉంటుంది. మీ అవసరానికి అనుగుణంగా మీరు దాని నుండి డబ్బును విత్‌డ్రా కూడా చేసుకోవచ్చు. పదవీ విరమణ తర్వాత మీరు దాని నుండి పూర్తిగా ప్రయోజనం పొందవచ్చు. ్రాఖీ ఖాతా ఉన్నవారు వారి సర్వీస్ ప్రకారం పదవీ విరమణ తర్వాత జ్రూూ పెన్షన్ కూడా పొందుతారు. అలాగే ఉద్యోగులు గ్రాట్యుటీని పొందుతారు. మీరు కంపెనీలో కనీసం 5 సంవత్సరాలు పనిచేసి తరువాత దానిని వదిలిపెట్టినా లేదా పదవీ విరమణ చేసినా మీరు ఈ గ్రాట్యుటీ ప్రయోజనాన్ని పొందవచ్చు. ఇది ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ప్రైవేట్ రంగ ఉద్యోగులకు కూడా ప్రయోజనం చేకూరుస్తుంది. అసలు గ్రాట్యుటీ అంటే ఏంటి? దీన్ని ఎలా లెక్కించాలి? వారికి మాత్రమే ఇస్తారు. ఈ చెల్లింపు గ్రాట్యుటీ చెల్లింపు చట్టం 1972 ప్రకారం ఇస్తారు. ప్రమాదం లేదా అనారోగ్యం కారణంగా వైకల్యం సంభవించినప్పుడు ఉద్యోగులు ముందస్తు గ్రాట్యుటీని పొందవచ్చు. ఈ మొత్తం వారు చివరిగా అందుక్ను జీతం, సేవ చేసిన సంవత్సరాల ఆధారంగా ఉంటుంది.గ్రాట్యుటీ కాలిక్యులేటర్ఐదు సంవత్సరాల నిరంతర సేవ తర్వాత మీరు కంపెనీని విడిచిపెట్టినప్పుడు మీరు ఎంత పొందుతారో గ్రాట్యుటీ కాలిక్యులేటర్ అంచనా వేస్తుంది. తక్షణ గ్రాట్యుటీ సంఖ్యను పొందడానికి మీ చివరి జీతం, మొత్తం సర్వీస్ కాలాన్ని నమోదు చేయండి.గ్రాట్యుటీని లెక్కించడానికి ఫార్ములాగ్రాట్యుటీ చట్టం కింద ఉన్న ఉద్యోగుల కోసం ఒక ఫార్ములా ఉపయోగించి గ్రాట్యుటీని లెక్కిస్తారు. దీని కోసం మీరు ఒకే కంపెనీలో కనీసం ఐదు సంవత్సరాలు పని చేయాలి. మీరు అంతకంటే ఎక్కువ కాలం పనిచేస్తే, మీకు గ్రాట్యుటీ ఇస్తారు. ప్రతి సంవత్సరం పనికి మీకు 15 రోజుల జీతానికి సమానమైన మొత్తం ఇస్తారు. మీరు సంవత్సరంలో 6 నెలల కంటే ఎక్కువ పనిచేసినా, అది ఒక సంవత్సరంగా లెక్కిస్తారు. అంటే మీరు ఐదు సంవత్సరాల 6 నెలలు పనిచేసినా అది ఆరు సంవత్సరాలుగా పరిగణిస్తారు. గ్రాట్యుటీకి సూత్రం (నెలవారీ జీతం ఇ 15 ఇ సేవా కాలం) / 26 (పని దినాలు). ఇక్కడ 15 రోజులు అంటే 15 రోజుల జీతం, 26 అంటే నెలలో 26 పని దినాలు. ప్రాథమిక జీతం పైన నెలవారీ జీతం యాడ్ అవుతుంది. ఇప్పుడు రూ.30,000 బేసిక్ జీతంతో 5 సంవత్సరాలు, 10 సంవత్సరాలు, 7 సంవత్సరాలు పనిచేసిన తర్వాత మీకు ఎంత గ్రాట్యుటీ లభిస్తుందో ఫార్ములా తెలుసుకుందాం.5 సంవత్సరాల సర్వీస్‌తో.5 సర్వీస్ కు మూల జీతం రూ.30 వేలు గ్రాట్యుటీ = (30000ఇ15ఇ5)/26 = 86538.46. ఈ లెక్క ప్రకారం 7 సంవత్సరాల సర్వీస్ కు గ్రాట్యుటీ రూ.1,21,153.84. 10 సంవత్సరాల సర్వీస్ కు గ్రాట్యుటీ రూ.173076.92. అదేవిధంగా మీరు మీ సర్వీస్ వ్యవధి ప్రకారం మీ జీతాన్ని లెక్కించవచ్చు. మీరు 15 సంవత్సరాలు పనిచేసి చివరి జీతం రూ.30,000 అయితే గ్రాట్యుటీ = (15 ఇ 30000 ఇ 15) / 26 = రూ.2,59,615 వస్తుంది. గరిష్ట గ్రాట్యుటీ మొత్తం రూ.20 లక్షలు. ఏదైనా అదనపు మొత్తం ఎక్స్-గ్రేషియాగా పరిగణిస్తారు.



## సుడిగాలి సుధీర్ ఎలాంటివాడంటే షాకింగ్ విషయం చెప్పిన వాసంతి కృష్ణన్


బిగ్ బాస్ 6 కంటెస్టెంట్, సీరియల్ వాసంతి కృష్ణన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ అందాల భామ పలు సీరియల్స్ లోనూ నటించి మెప్పించింది. మోడలింగ్‌తో తన కెరీర్‌ను ప్రారంభించిన వాసంతి, కన్నడలో ఐదు చిత్రాలలో కథానాయికగా నటించింది. ఆ తర్వాత తెలుగు బుల్లితెరపై సిరిసిరిమువ్వ, గోరింటాకు, గుప్పెడంత మనసు వంటి ప్రముఖ సీరియల్స్‌తో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయింది. ముఖ్యంగా గుప్పెడంత మనసు సీరియల్‌లోని సాక్షి పాత్ర ఆమెకు అపారమైన గుర్తింపును తెచ్చిపెట్టింది. ఈ ముద్దుగుమ్మ స్వస్థలం తిరుపతి. తెలుగు అమ్మాయి అయినప్పటికీ గత 12 సంవత్సరాలుగా బెంగళూరులో నివాసం ఉంటున్నందున ఆమె భాషలో కన్నడ ప్రభావం కనిపిస్తుందని చెప్పుకొచ్చింది ఈ ముద్దుగుమ్మ  ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న వాసంతి ఆసక్తికర విషయాలను పంచుకుంది.వాసంతి కృష్ణన్ అనే పేరు ఆమె తండ్రి పేరు మీద ఏర్పడిందని, ఆ పేరుతోనే తనకు మంచి అవకాశాలు వస్తున్నాయని ఆమె తెలిపింది. వాసంతి తండ్రి, బాలకృష్ణ మూర్తి, టీటీడీ ఉద్యోగి, గతంలో చిరంజీవి ప్రజారాజ్యం పార్టీలో రాజకీయ నాయకునిగా పనిచేశారు. ఎమ్మెల్యేగా పోటీ కూడా చేశారని వాసంతి తెలిపింది. దురదృష్టవశాత్తు, వాసంతి పదవ తరగతి చదువుతున్నప్పుడు జరిగిన ప్రమాదంలో ఆమె తండ్రి మరణించారు.దూరంగా ఉన్నప్పటికీ, తల్లి ప్రోత్సాహంతోనే తాను సినీ రంగంలోకి ప్రవేశించానని ఆమె తెలిపింది. కన్నడలో హీరోయిన్‌గా ఐదు చిత్రాలు చేసిన తర్వాత తెలుగులో సీరియల్ హీరోయిన్‌గా రావడం ఒక తగ్గించుకున్న అడుగుగా భావించినప్పటికీ, రాఘవేంద్ర రావు గారి బ్యానర్‌కు ఉన్న విలువ దృష్ట్యా తాను "సిరిసిరిమువ్వ" సీరియల్‌ను అంగీకరించానని వాసంతి స్పష్టం చేసింది. ఆయన నిర్మాణంలో ఏది వచ్చినా వదలనని, తన కెరీర్ దాని నుంచే ప్రారంభమైందని, కాబట్టి దానిని కెరీర్‌కు మైనస్‌గా భావించనని అన్నారు.ఆ మధ్య కే. రాఘవేంద్ర రావు పర్యవేక్షణలో వచ్చిన వాంటెడ్ పండుగాడ్ చిత్రంలో కూడా ఆమె నటించారు. తెలుగు తన మాతృభాష కావడం, హైదరాబాద్ తెలుగు పరిశ్రమలో తనకు సౌకర్యంగా ఉండటం వల్ల ఇప్పుడు తన దృష్టి పూర్తిగా తెలుగు పరిశ్రమపైనే ఉందని వాసంతి చెప్పుకొచ్చింది. ఇక ఈ ఇంటర్వ్యూలో సుడిగాలి సుధీర్ గురించి ప్రస్తావించినప్పుడు, ఆయనకు ఉన్న భారీ అభిమానులు చూసి షాక్ అయ్యా అని తెలిపింది. ముఖ్యంగా లేడీస్ లో ఆయనకు చాలా మంది ఫాలోవర్స్ ఉన్నారు. టీవీ షోల్లో చూపించినట్లు ఆయన ప్లేబాయ్ కాదని అతను చాలా డౌన్ టు తెలిపింది వాసంతి. పవన్ కళ్యాణ్ తన అభిమాన నటుడని కూడా ఆమె వెల్లడించారు. తన కెరీర్‌లో సవాళ్ళ గఅడిగినప్పుడు, కన్నడలో చాలా సమస్యలను ఎదుర్కొన్నానని, అయితే వాటిని ఇప్పుడు గుర్తు చేసుకోవడానికి ఇష్టపడటం లేదని చెప్పుకొచ్చింది.



## అందానికే అసూయ పుడుతుందేమో.. లంగావోణీలో భాగ్య శ్రీ

అందాల భామ భాగ్య శ్రీ బోర్సే గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ అమ్మడు అందానికి ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. ఈ చిన్నది తెలుగులో మిస్టర్ బచ్చన్ మూవీతో డెబ్యూ ఇచ్చి, ఎంతో మంది అభిమానుల మనసు దోచుకుంది. తన నటన, అందంతో మంచి గుర్తింపు సంపాదించుకుంది.మొదటి సినిమాతో మంచి హిట్ అందుకోలేకపోయినప్పటికీ, మంచి క్రేజ్ మాత్రం సంపాదించుకుంది. సినిమా ఫ్లాప్ అయినప్పటికీ వరసగా అవకాశాలు అందుకుంటూ దూసుకెళ్తుంది. రీసెంట్ ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాలో నటించి మెప్పించింది. కానీ ఈ మూవీ కూడా ఈ అమ్మడుకు హిట్ ఇవ్వలేదు.మొదటి సినిమాతో మంచి హిట్ అందుకోలేకపోయినప్పటికీ, మంచి క్రేజ్ మాత్రం సంపాదించుకుంది. సినిమా ఫ్లాప్ అందుకుంటూ దూసుకెళ్తుంది. రీసెంట్ ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాలో నటించి మెప్పించింది. కానీ ఈ మూవీ కూడా ఈ అమ్మడుకు హిట్ ఇవ్వలేదు.ప్రస్తుతం ఈ చిన్నది  విజయ్ దేవరకొండ సరసన కింగ్ డమ్ సినిమా చేస్తుంది. అంతే కాకుండా దుల్కర్ సల్మాన్, రానాతో కూడా కలిసి నటిస్తుంది.  తెలుగు, తమిళం, హిందీలో పలు సినిమాల్లో నటిస్తూ ఫుల్ బిజీ బిజీగా గడిపేస్తుంది.ప్రస్తుతం ఈ చిన్నది విజయ్ దేవరకొండ సరసన కింగ్ డమ్ సినిమా చేస్తుంది. అంతే కాకుండా దుల్కర్ సల్మాన్, రానాతో కూడా కలిసి నటిస్తుంది. తెలుగు, తమిళం, హిందీలో పలు సినిమాల్లో నటిస్తూ ఫుల్ బిజీ బిజీగా గడిపేస్తుంది.ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది, నిత్యం తన హాట్ అంటూ క్యూట్ ఫొటోస్‌తో నెటిజన్స్‌ను తెగ ఆకట్టుకుంటుంది. ఎప్పటికప్పుడు తన గ్లామర్‌తో కుర్రకారును ఆకట్టుకుంటుంది.ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది, నిత్యం తన హాట్ అంటూ క్యూట్ ఫొటోస్‌తో నెటిజన్స్‌ను తెగ ఆకట్టుకుంటుంది. ఎప్పటికప్పుడు తన గ్లామర్‌తో కుర్రకారును ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ బ్యూటీ లంగావోణీలో అందంగా మెరిసిపోయింది. గ్లామర్ విషయంలో నో లిమిట్స్ అంటూ.. తన అంద చందాలతో అందరినీ ఆకట్టుకుంటుంది. మరి మీరు కూడా ఈ ఫొటోస్ పై ఓ లుక్ వేయండి.తాజాగా ఈ బ్యూటీ లంగావోణీలో అందంగా ంది. గ్లామర్ విషయంలో నో లిమిట్స్ అంటూ.. తన అంద చందాలతో అందరినీ ఆకట్టుకుంటుంది. మరి మీరు కూడా ఈ ఫొటోస్ పై ఓ లుక్ వేయండి

## జన నాయగన్ నిర్మాతల సంచలన నిర్ణయం



దళపతి విజయ్ హీరోగా నటించిన జన నాయగన్ (తెలుగులో జన నాయకుడు) సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 9న విడుదల కావాల్సి ఉంది. అయితే, సెన్సార్ సమస్య ల కారణంగా ఈ మూవీ అనూహ్యంగా వాయిదా పడింది. ఇప్పటికీ ఈ మూవీ నిర్మాతలు కోర్టు చుట్టూనే తిరుగుతున్నారు. మరోవైపు తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు కూడా దగ్గర పడ్డాయి. ఒక వేళ ఎన్నికలు ప్రకటించిన తర్వాత, చిత్రం విడుదలను రెండు నెలల పాటు వాయిదా వేయాల్సి ఉంటుంది. ఈ కారణంగా, చిత్ర బృందం 20 నిమిషాల సన్నివేశాలని తగ్గించడానికి అంగీకరించినట్లు చెబుతున్నారు. జన నాయగన్' సినిమా లో, విజయ్ కి రాజకీయంగా ప్రయోజనం చేకూర్చేలా కొన్ని సన్నివేశాలు, డైలాగులు ఉన్నాయని తెలుస్తోంది. అలాగే విజయ్ రాజకీయ పార్టీ భావజాలం, ఆదర్శాలను ప్రోత్సహించేలా సీన్స్, అలాగే ప్రతిపక్ష పార్టీలను విమర్శించే కొన్ని సంభాషణలు, సన్నివేశాలు ఈ సినిమాలో ఉన్నాయి, అందుకే 'జన నాయగన్' కి సెన్సార్ సర్టిఫికేట్ ఇవ్వడానికి జడీఖీజ వెనుకాడిందని చెబుతున్నారు.



## రామ్‌చరణ్-ఉపాసనలకు ట్విన్ ఫ్యాన్స్‌కు సర్‌ప్రైజ్ గిఫ్ట్స్

మెగా ఫ్యామిలీ లో పండగ వాతావరణం నెలకొంది.ఇటీవల రామ్ చరణ్ సతీమణి ఉపాసన కవల పిల్లలకు జన్మనివ్వడమే ఈ సంతోషానికి కారణమని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఉపాసనకు ఒక మగ బిడ్డ, ఆడ బిడ్డ జన్మించడంతో మెగా ఫ్యామిలీతో పాటు అభిమానులు సైతం ఆనందంలో మునిగిపోయారు. ఇప్పటికే ఈ జంటకు క్లీంకార అనే కూతురు పుట్టిన సంగతి తెలిసిందే. తాజాగా ఉపాసనకు ట్విన్స్ జన్మించడంతో ఈ ఆనందం మరింత రెట్టింపైంది. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని రామ్ చరణ్ దంపతులు మెగా అభిమానులకు ఓ సర్‌ప్రైజ్ ఇచ్చారు. ఈ సంతోషం సమయంలో ఫ్యాన్స్‌కు స్వీట్ బాక్సులు పంపించారు. ఈ మేరకు ఓ అభిమాని గిఫ్ట్ బాక్స్ ఓపెన్ చేస్తున్న వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఇందులో రెండు రకాల స్వీట్స్ ఉన్నాయి. ఈ బహుమతిపై రామ్ చరణ్ –ఉపాసనకు అభినందనలు. అపోలో నుంచి ఈ బహుమతి వచ్చిందని క్యాప్షన్ రాశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది. కాగా ఉపాసన ట్విన్స్ కు జన్మనివ్వగానే అభిమానులందరూ అపోలో ఆస్పత్రి దగ్గరకు భారీగా చేరుకుని హంగామా చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తమను ఎంతగానో అభిమానిస్తోన్న ఫ్యాన్స్ కు స్వీట్ బాక్సులు పంపారు రామ్ చరణ్ దంపతులు.ఇక సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం పెద్ది అనే సినిమాలో నటిస్తున్నాడు రామ్ చరణ్. ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సనా తెరకెక్కిస్తోన్న ఈ విలేజ్ స్పోర్ట్స్ డ్రామాలో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తోంది. అలాగే కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ మరో కీలక పాత్రలో కనిపించనున్నారు. వీరితో పాటు మీర్జాపూర్ వెబ్ సిరీస్ ఫేమ్ నటుడు దివ్యేందు త్రిపాఠి, జగపతి బాబు, కమెడియన్ సత్య తదితరులు వివిధ పాత్రలు పోషిస్తున్నారు. ఈ మెగా మూవీకి ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ స్వరాలు సమకూరుస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి వచ్చిన చికిరి సాంగ్ యూట్యూబ్ ను షేక్ చేసిన సంగతి తెలిసిందే. త్వరలోనే ఈ మూవీ నుంచి మరిన్ని అప్డేట్స్ రానున్నాయి.



## వాడు నడుము గిల్లితే వెంటనే బాడకోవ్ అని తిట్టి ఒక్కటిచ్చా



నటి దివి ఒక ఇంటర్వ్యూలో తనకు పబ్‌లో ఎదురైన ఒక చెడు సంఘటనను, అలాగే దుస్తుల ఎంపిక, వ్యక్తిగత గోప్యత వంటి అంశాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. ఈ ఇంటర్వ్యూలో ఆమె వ్యక్తిగత స్వేచ్ఛ, సమాజంలో మహిళల పట్ల అవగాహన గురించి లోతైన చర్చను ప్రారంభించారు. ఇటీవల జరిగిన ఒక పబ్ ఈవెంట్‌కు అతిథిగా వెళ్లినప్పుడు ఎదురైన సంఘటనను దివి వివరించారు. చుట్టూ బాడీగార్డులు ఉన్నప్పటికీ, ఒక వ్యక్తి తనను నడుము గిల్లాడని ఆమె తెలిపారు. ఈ సంఘటన జరిగిన వెంటనే, ఆమె వెనక్కి తగ్గకుండా ఆ వ్యక్తిని కొట్టి, అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ చర్య పట్ల తనకు ఏమాత్రం పశ్చాత్తాపం లేదని, ఒకవేళ అలా స్పందించకపోతే తాను బాధపడేదాన్నని దివి పేర్కొన్నారు. తన చుట్టూ భద్రత ఉన్నప్పటికీ ఈ సంఘటన జరిగిందని, తన దుస్తుల వల్ల ఇది జరగలేదని ఆమె నొక్కి చెప్పారు. అప్పుడు తాను సౌకర్యవంతమైన టీషర్టు ధరించి ఉన్నానని ఆమె తెలిపారు.దుస్తుల ఎంపికపై ఆమె తన అభిప్రాయాలను సూటిగా చెప్పారు. ఒకరు ధరించే దుస్తులు సౌకర్యవంతంగా ఉండాలని, అది వ్యక్తిగత ఎంపిక అని ఆమె అన్నారు. ఏదైనా సందర్భానికి తగినట్లుగా దుస్తులు ధరించడం ఉత్తమమని, అందరూ ఉన్న చోట అగ్లీగా లేదా వల్గర్?గా కనిపించకూడదని ఆమె సూచించారు. ముఖ్యంగా, ఒకరు తన దుస్తులతో అసౌకర్యంగా ఉంటే, ఆ దుస్తులు ధరించాల్సిన అవసరం లేదని ఆమె అన్నారు. "నువ్వు సౌకర్యంగా లేకపోతే, దానిని ఎందుకు ధరిస్తావు? నీకు సౌకర్యంగా ఉంటేనే ధరించు. లేదంటే వద్దు" అంటూ తన అభిప్రాయాన్ని నిక్కచ్చిగా చెప్పారు. సమాజంలో మహిళల దుస్తులపై ఉండే ధోరణిని కూడా దివ్య పిళ్ళై చర్చించారు. కొందరు మగవాళు "ట్రిగ్గర్" అవుతారని అనడాన్ని ఆమె తప్పుపట్టారు. ఇతరులు ధరించే దుస్తులు చూసి అసౌకర్యంగా భావించేవారు.. చూడొద్దని స్పష్టం చేశారు. ఇతరుల ఎంపిక పట్ల మనం అసౌకర్యంగా ఉంటే, అది మన సమస్యే తప్ప వారిది కాదని ఆమె అన్నారు. దర్శకుడు పూరి జగన్నాథ్ అన్న మాటలను వివరిస్తూ..   సరైన విద్య, అవగాహన కల్పించాలని, బయటి ప్రపంచాన్ని దాచిపెట్టకుండా వాస్తవాలను తెలియజేయాలని ఆమె సూచించారు.

## ధురంధర్ సీక్వెల్ ది రివేంజ్ టీజర్ అదిరిపోయిందిగా



బాలీవుడ్ లో రీసెండ్ డేస్ లో దుమ్మురేపిన సినిమా ధురంధర్. రణ్?వీర్ సింగ్?, సారా అర్జున్?, అక్షయ్? కన్నా ప్రధాన పాత్రల్లో నటించిన ధురంధర్ సినిమా మాత్రం ప్రాంతీయ భాషా సినిమా సత్తా ఏంటో ప్రపంచానికి చాటి చెప్పింది. మల్టీ లాంగ్వేజ్ రిలీజ్ లేకపోయినా, కథలో బలం ఉంటే ప్రేక్షకులు బ్రహ్మరథం పడతారని నిరూపించింది. ఈ సినిమా సాధించిన వసూళ్లు చూసి ఇప్పుడు దేశవ్యాప్తంగా ఉన్న అగ్ర దర్శకులు కూడా ఆశ్చర్యపోతున్నారు. ఇప్పటికే థియేటర్స్ లో సత్తా చాటిన ధురంధర్ ఇప్పుడు ఓటీటీలోనూ దుమ్మురేపుతోంది. ఈ సినిమా ఏకంగా రూ. 1000కోట్లకు పైగా వసూల్ చేసి బాలీవుడ్ ఇండస్ట్రీలో సరికొత్త రికార్డ్ క్రియేట్ చేసింది.ఓటీటీలోనూ ధురంధర్ సినిమా ట్రెండింగ్ లో దూసుకుపోతుంది. ఇక ఈ సినిమాకు సీక్వెల్ ను అనౌన్స్ చేశారు. అనౌన్స్ చేయడమే కాదు టీజర్ ను కూడా రిలీజ్ చేసేశారు మేకర్స్. ఈ టీజర్ మరింత ఆసక్తికరంగా ఉంది. ఈ టీజర్ లో రణవీర్ సింగ్ రెండు డిఫరెంట్ షేడ్స్ లో కనిపించనున్నాడని టీజర్ చూస్తే అర్ధమవుతుంది.ధురంధర్ సినిమాను స్పై థ్రిల్లర్ గా తెరకెక్కించారు. అక్షయ్ ఖన్నా, అర్జున్ రాంపాల్, మాధవన్, సంజయ్ దత్ లాంటి స్టార్స్ ఇందులో కీలక పాత్రలు చేశారు. ఈ సినిమాకు ఆదిత్య ధర్ దర్శకత్వం వహించారు. పాకిస్థాన్ బ్యాక్ డ్రాప్ స్టోరీతో ధురంధర్ సినిమాను తెరకెక్కించారు. ఇక ఇప్పుడు సీక్వెల్ టీజర్ సినిమా పై అంచనాలు పెంచేసింది. ఇక ఈ సినిమాను 2026 మార్చ్ 19న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఈ టీజర్ పై మీరూ ఓ లుక్కేయండి.

Editor, printer, published Owned by  CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794